జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 15 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 130 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: అష్టమి - 12:24:15 వరకు నక్షత్రంరేవతి - 16:01:03 వరకు కరణంకౌలవ - 12:24:15 వరకు, తైతిల - 23:37:15 వరకు పక్షంకృష్ణ యోగంఅతిగణ్ణ - 12:37:21 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL    http://www.prajajyothinews.com    Mail: prajajyothidaily@gmail.com


## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఎంపిక

### కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవియాకు మంత్రుల కృతజ్ఞతలు

హైదరాబాద్,జూలై 14(ప్రజాజ్యోతి): 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణను ఎంపిక చేసినందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు / క్రీడల శాఖ మంత్రి

మిగతా1 2లో..

## తెలంగాణ తెలుగు అకాడమి నూతన డైరెక్టర్ నియామకం

### నియమితులైన పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్

హైదరాబాద్,జూలై 14(ప్రజాజ్యోతి): ప్రతిష్టాత్మక తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్‌గా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్, సీనియర్ అధ్యాపకులు ఆచార్య భట్టు రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

మిగతా 2లో..

# పశ్చిమాసియా దేశాలతో భారీ పెట్టుబడులు

- వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయం
- సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించిన ట్రంప్
- 20 శాతం కార్గో టోల్ విధింపు ఉపసంహరణ
- హర్మూజ్‌లో మళ్లీ తీవ్ర స్థాయికి ఉద్రిక్తతలు
- అమెరికా ట్యాంకర్లపై ఇరాన్ భీకర దాడులు
- భారతీయుడు మృతి, పలువురికి గాయాలు
- ఇరాన్‌పై అమెరికా సైన్యం తీవ్ర ప్రతిదాడులు
- ఇరాన్ మిలిటరీ స్థావరాలు అమెరికా ధ్వంసం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి
- యూఎస్ కాంగ్రెస్‌కు లేఖ పంపిన ట్రంప్

న్యూఢిల్లీ,జూలై14: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే కార్గో నౌకలపై 20 శాతం టోల్ ఫీజు విధించే ప్రతిపాదన నుంచి వెనక్కి తగ్గారు. ఆ ఫీజుకు బదులుగా పశ్చిమాసియా దేశాలతో భారీ పెట్టుబడి, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. గల్ఫ్ దేశాల నాయకులతో జరిగిన చర్చలు సానుకూలంగా సాగడంతో ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు. గల్ఫ్ దేశాలు అమెరికాలో భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టనున్నాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇవి పూర్తిగా కొత్త పెట్టుబడులా? లేక గతంలో ప్రకటించిన పెట్టుబడి ప్రణాళికల కొనసాగింపా? అన్న అంశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. అయితే ట్రంప్ ఆ ప్రకటన చేసిన

మిగతా 2లో..



## సౌదీపై హౌతీల ప్రతీకార దాడులు

### అభా విమానాశ్రయంపై క్షిపణుల వర్షం

### హౌతీలపై దాడులకు అమెరికా మద్దతు

న్యూఢిల్లీ,జూలై14 : ఇరాన్ మద్దతున్న హూతీలు, సౌదీ అరేబియా మధ్య మళ్లీ దాడులు, ప్రతిదాడులు ఉద్ధృతమయ్యాయి. సనా అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగి దాడికి హౌతీలు ప్రతీకార చర్యలకు దిగాయి. సౌదీలోని అభా అంతర్జాతీయ విమానాశ్రయంపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో ప్రాణనష్టం

మిగతా 2లో..



## ముద్రగడ పద్మనాభ రెడ్డి కన్నుమూత

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- ముద్రగడకు సంతాపం తెలిపిన ప్రముఖులు
- ప్రజా జీవితంలో ముద్రగడ పాత్ర చిరస్మరణీయం
- ఆయన మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు
- సంతాపం ప్రకటించిన సిఎం రేవంత్ తదితరులు



హైదరాబాద్,జూలై 14(ప్రజాజ్యోతి): కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభ రెడ్డి గా పేరు మార్చుకున్న ముద్రగడ పద్మనాభం కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో పాటు తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆసుపత్రిలో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆయన మరణవార్త తెలియడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక శకం ముగిసినట్లయింది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడికి చెందిన ముద్రగడ పద్మనాభ రెడ్డి.. తన తండ్రి ముద్రగడ వీరరాఘవరావు వారసత్వంతో చాలా చిన్న వయసులోనే రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1978లో జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు.

### రాష్ట్రాభివృద్ధిలో ఎయిర్‌పోర్టులది

# కీలక పాత్ర

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా తీసుకోకుంటే అవి వేగంగా జరగవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రామ్మోహన్ నాయుడుతో చర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం తెలంగాణలో విమానాశ్రయాల నిర్మాణానికి కేంద్రమంత్రి సహకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో ఎయిర్ పోర్టులది కీలక పాత్ర అని చెప్పారు.

- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విమానాశ్రయాల నిర్మాణం
- ఎంఆర్వో, ఎయిర్ కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలి..
- కాకతీయ సంస్కృతికి అద్దం పట్టేలా వరంగల్ విమానాశ్రయం
- ఆదిలాబాద్‌కు అవసరమైన భూ సేకరణచేపడతాం
- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,జూలై14(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో నిర్మించనున్నవరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనిర్మించాలని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వ్యూహాత్మకంగా, వాణిజ్య పరంగా వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాలకు ఉన్న మెరుగైన పరిస్థితులను సీఎం వివరించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో ముఖ్యమంత్రి ఢిల్లీలోని పౌరవిమానయాన శాఖ కార్యాలయం లోమంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగావరంగల్ విమానాశ్రయ పనులపై కేంద్ర మంత్రితో

మిగతా 12లో..

### ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం పనులు

## ప్రారంభించాలి..

- ఫ్యూచర్ సిటీ-బందరు పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ రహదారికి అనుమతులు
- రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయ రహదారి నిర్మించాలి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ,జూలై14(ప్రజాజ్యోతి): రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి ఇప్పటికే 95 శాతం భూసేకరణ పూర్తయినందున పనుల ప్రారంభానికి కేంద్ర క్యాబినెట్ అనుమతి ఇప్పించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆర్ఆర్ఆర్ రెండువైపులా ఏకకాలంలో పనులు ప్రారంభమైతే నిర్మాణం త్వరగా పూర్తవుందుని, నిర్మాణ వ్యయం

మిగతా 12లో..

## నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం

### హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో సోదాలు

### ఆదాయానికి మించి ఆస్తులు, బంగారం డబ్బు గుర్తింపు



హైదరాబాద్,జూలై14(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం రేగింది. హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ ఇల్లు, కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి సోదాలు కొనసాగాయి. బచ్చు రవీందర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయిన నేపథ్యంలో ఏసీబీ దాడులు నిర్వహిస్తోంది. అక్రమంగా ఆస్తులను కూడబెట్టినట్టు చీఫ్ ఇంజినీర్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఏకకాలంలో 12 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలకు దిగారు. ఏసీబీ డీఎస్పీ మాజిద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగాయి.

మిగతా 2లో..

## బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు

### సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్ అరెస్ట్



న్యూఢిల్లీ,జూలై14(ప్రజాజ్యోతి): బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేసులో ఉత్తరాఖండ్ పోలీసులు బద్రీనాథ్ – కేదార్‌నాథ్ టెంపుల్ కమిటీ చైర్మన్ మాజీ వ్యక్తిగత సహాయకుడు , సస్పెండ్ అయిన అధికారి ప్రమోద్ నౌటియాల్‌ను అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లోని అతడి నివాసంలో చమోలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం అతడిని బద్రీనాథ్‌కు తరలించారు. నిందితుడిని కోర్టులో

మిగతా 2లో..

## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

- భక్తులకు ఇబ్బంది లేకుండా భద్రతా చర్యలు
- నగర పోలీస్ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష

హైదరాబాద్,జూలై14(ప్రజాజ్యోతి): ఆషాడ బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా నిర్వహించడమే లక్ష్యమని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ బోనాలు.. మొదటి 15 రోజులు అత్యంత కీలకమని తెలిపారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా

మిగతా 2లో..



### నాణ్యమైన, నిరంతరాయ

# విద్యుత్ సరఫరా

- రూ. 376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాలు
- ఎర్రవల్లి వద్ద రూ. 155 కోట్లతో ఉప కేంద్రం నిర్మాణం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

మహబూబ్‌నగర్,జూలై14(ప్రజాజ్యోతి): నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర

మిగతా 12లో..

## సోషల్ మీడియాలో ఇందిరమ్మ ఇండ్ల హవా

- హోం టూర్ వీడియోల హల్ చల్
- ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తాం
- ఎక్స్ వేదికగా మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జూలై14(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన రోజు నుంచి గృహ ప్రవేశం వరకు తమ ఆనందాన్ని, అనుభవాలను అనేక మంది లబ్దిదారులు యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. తొలిదశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రెండో దశలో 2.5 లక్షల ఇండ్లు.. మూడో దశ, నాలుగో దశ, ఐదో దశ.. ఇలా ప్రతి పేదవాడి సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల రూపంలో సాకారం చేయాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదల చిరునవ్వులే మా ప్రభుత్వానికి గొప్ప పురస్కారాలని పేర్కొన్నారు. గతంలో లాగా మభ్య పెట్టే కార్యక్రమంగా కాకుండా పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తున్నామని, అందుకు వీడియోలే సాక్ష్యమనితెలిపారు.

### ఆస్పత్రుల్లో అభివృద్ధికి

# కొత్త పాలసీ

- ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి
- ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధులతో మంత్రి దామోదర సమీక్ష



హైదరాబాద్,జూలై14(ప్రజాజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం సహా, రాష్ట్రంలోని అన్ని ట్రైబల్ ఏరియాల్లో ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధికి కొత్త పాలసీని తీసుకొస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా తెలిపారు. ఐటీడీఏల పరిధిలో ఉన్న అన్ని ఏరియా హాస్పిటల్స్‌లో, దశలవారీగా సీటీ స్కాన్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతాల్లో జనాభా ప్రాతిపదికన కాకుండా, ప్రజలకు సమీపంలో వైద్య సేవలు అందుబాటులో ఉండేలా దూరాన్ని బట్టి హాస్పిటళ్లను అభివృద్ధి చేస్తామని, అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లు, పీహెచ్‌సీలను మంజూరు చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటళ్లలను

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రహసనంగా మారిన సర్ ప్రక్రియ !

ఆధార్ సక్రమంగానే ఉంటోంది. పాన్ కార్డు సక్రమంగానే ఉంటోంది. గ్యాస్ కనెక్షన్ కూడా పక్కాగా ఉంటోంది. బ్యాంక్ అకౌంట్ కూడా పక్కాగానే ఉంటోంది. ఇంటినంబర్లు, చెల్లింపులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ పక్కాగా ఉ ంటున్నా..ఓటు మాత్రం పక్కాగా ఉండదు లేదు. ఎవరి అడిగితే ఎలా పక్కాగా చేయవచ్చో చెబుతుంది. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తే పక్కాగా ఓటరు కార్డు వస్తుంది. కానీ ఎన్నికల సంఘం, కేంద్రానికి ఇవేమీ పట్టడం లేదు. పర్మినెంట్ ఓటరు కార్డు నంబర్ ఉంటే ఓటు కోసం గందరగోళం పడాల్సిన అవసరం లేదు. ప్రజలు ఎవరికి వారు తమ ఓటును పక్కాగా ఉంచుకుంటారు. ఎవరైనా అడ్రస్ మారితే మార్చుకుంటారు. ఆధార్ విషయంలో ఇదే జరుగుతోంది. కానీ ఘనత వహించిన ఎన్నికల సంఘం మాత్ర దీనిని ఓ మాయగా తయారు చేసింది. చదువుకున్న వారికి సైతం అర్థం కాని ప్రక్రియగా చేశారు. టెక్నాలజీ ఇంతగా పెరిగినా ఉపయోగించుకోవడంలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలం అయ్యిందని చెప్పాలి. తాజాగా కొనసాగుతున్న సర్ ప్రక్రియ ఓ ప్రహసనంగా మారింది. రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా సాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియ తీరు క్షేత్రస్థాయిలో ఘోరంగా తయారైంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అందరికీ ఎన్యుమరేషన్ ఫామ్‌లు పంచేసి రికార్డు సృష్టించామని అధికారులు చెప్తున్న లెకలు, క్షేత్రస్థాయిలో ఓటర్లు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులకు అస్సలు పొంతన కుదరడం లేదు. ఎన్యుమరేషన్ ఫామ్ పంపిణీ దాదాపు వందశాతం పూర్తయినట్లు రికార్డుల్లో చూపిస్తున్న ప్రాంతాల్లో కూడా కనీసం బూత్ లెవల్ అధికారులు అంటే బీఎల్‌వోలు అడుగుపెట్టలేదని ఓటర్లు చెబుతున్నారు. కొందరైతే వారెలా ఉంటారో కూడా చూసి ఉండలేదంటున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం సోమవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 99.98 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫామ్‌లు పంపిణీ పూర్తయింది. 26 జిల్లాల్లో ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ వంద శాతం పూర్తి చేశామని అధికారులు కాగితాల్లో లెకలు చూపిస్తున్నారు. ఉన్నతాధికారుల సమీక్షల్లో శభాష్ అనిపించుకోవడానికి క్షేత్రస్థాయి సిబ్బంది చూపించిన ఈ అంకెల గారడీ ఇప్పుడు ఓటర్ల పాలిట శాపంగా మారింది. అధికారులు వంద శాతం పంపిణీ అని చెపుతున్నా... నగర, పట్టణ ప్రాంతాల ఓటర్లు మాత్రం 'మా కాలనీ, మా ఇండ్లకు అసలు బీఎల్‌వోలు వచ్చిన దాఖలాలే లేవు. మాకు అందాల్సిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఎటు పోయాయని' ప్రశ్నిస్తున్నారు. దీని బదులు ఏ మీసేవా సెంటర్‌లో పెట్టినా హాయిగా వెళ్లి సవరణలు చేసుకునే వారమని అంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, దాని చుట్టుపక్కల ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, శివారు కాలనీల్లో చాలామందికి ఫామ్‌లు అందనే లేదు. అధికారులు ఇండ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరించకుండానే, ఆఫీసుల్లో కూర్చొని ఫామ్ పంపిణీ అయిపోయినట్లు టిక్ మార్కులు పెట్టేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలనే పైఅధికారుల ఒత్తిడికి భయపడి క్షేత్రస్థాయి సిబ్బంది తూతూమంత్రంగా పని కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సర్ నిబంధనల ప్రకారం బీఎల్‌ఓలు మూడుసార్లు ఓటర్ల ఇళ్లకు వెళ్లాలన్న నియమం ఉన్నా కనీసం ఒక్కసారి కూడా క నిపించకుండా పోతున్నారు. నగరాలు, పట్టణాల్లో ని అనేక కాలనీల్లో బీఎల్‌వోలు సందర్శించిన ప్రాంతాలు వేళ్లపై లెక్కపెట్టవచ్చు. ఒక్కసారి కూడా రాని ప్రాంతాలు వందల్లో ఉంటాయి. అయినా అంతా సజావుగా సాగుతోందని ఎన్నికల కమిషన్ గొప్పగా చెప్పుకుంటోంది. ప్రజలందరి చేతుల్లో మొబైల్ ఫోన్లు ఉండి, సామాజిక మాధ్యమం నిఘా విస్తృతంగా ఉన్న నేపథ్యంలో బీఎల్‌ఓలు ఒక్కచోటే కూర్చొని ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న దృశ్యాలు వందలు కనపడుతున్నాయి. పూర్తిచేసిన ఫారాలను కూడా ఓటర్లే మళ్లీ బీఎల్‌ఓల వద్దకు వెళ్లి సమర్పించుకునే పరిస్థితి చాలా చోట్ల ఉంది. సర్ ప్రక్రియ దర్జాగా సాగుతోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. గతంలో బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ప్రజలు గగ్గోలు పెడుతుంటే ..ఇక్కడ ఉన్నవారికి అదో వింతగా అనిపించింది. కానీ ఇప్పుడు మనకు అనుభవం వస్తుంటే అసలు ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రక్రియ ఇలాగే సాగితే తెలుగు రాష్ట్రాల్లో కనీసం 50 శాతం ఓట్లు గల్లంతు కావడం ఖాయం. ఆషామాషీగా ఒక వ్యక్తిని ఓటరుగా నమోదు చేయకూడదు. అలాగే తొలగించడం కూడా సరికాదు. ఆధార్ కార్డును ఓటరుగా గుర్తించేందుకు ఉపయోగ పడదని ఇప్పటికే ఇసి తేల్చి చెప్పింది. ఆధార్ కార్డు ప్రామాణికం కాదనే వాదన ఎంత లోపభూయిష్టమో అర్థం చేసుకోవాలి. నిజానికి ఓటు నమోదు, తొలగింపే ఓ ప్రహసనంగా మారడం విడ్డూరంగా ఉంది. పక్కాగా ఓటరు కార్డును తయారు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఎన్నికల సంఘం ఉ ంది. సరిహద్దులను దాటి దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవాళ్లు ఆధార్ కార్డులు పొందుతుంటే ..దానిని గుర్తించి ఏరివేయాలి. ఓటరు జాబితాలోచేరిపోయిన వారితో పాటు రెండుచోట్ల ఓట్లున్న వారి పేర్లు ఉన్నాయంటే అందుకు ఎన్నికల సంఘం సక్రమ నిర్వహణ లోపమే కారణం. సరైన టెక్నాలజీని వాడడం లేదు. ఎన్నో ఐటి కంపెనీలు ఉన్నాయి. వారికి అప్పగిస్తే ఎలా ఓటు నమోదు చేయాలో, దానికి ఎలా పర్మినెంట్ నంబర్ ఉండాలో చెబుతారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరగకుండా గ్రామస్థాయిలో పంచాయితీల సహకారం తీసుకోవాలి. పట్టణాల్లో వార్డుస్థాయి అధికారుల సహాయం తీసుకుంటే బాగుండేది. రకరకాల కారణాలతో కొరతలతో దాదాపు కోటిమంది 11 రకాల డాక్యుమెంట్లలో ఏదో ఒకదాన్ని సమర్పించి తమనితాము అసలైన ఓటర్లుగా నిరూపించుకోవాలి. ఈ తంతు మొత్తం తలనొప్పిగా ఉండే తప్ప సజావుగా ఓటును పదిలపర్చుకునేలా లేదు. ఇలాంటి తలనొప్పులను అధికారులు గుర్తించడం లేదు. అది ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం.

## ఆషాఢ బోనాలకు భారీగా ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

ఉండాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంగళవారం బంజారా హిల్స్‌లోని టీజీఐసీసీసీలో ఆషాడ బోనాలపై ఆ శాఖ అధికారులతో సజ్జన్నార్ సమీక్ష నిర్వహించారు. ఈ బోనాలకు పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జూలై 16 నుంచి ఆగస్టు13వ తేదీ వరకు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గోల్కొండ, బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ ఆలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. టాస్క్‌ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్



ఫోర్స్, సిటీ ఆర్మ్‌డ్, రిజర్వ్, క్విక్ రియాక్షన్ టీమ్స్ భారీగా మోహరిస్తున్నట్లు వివరించారు. భక్తులకు సమాచారం కోసం ఆలయాల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ వివరించారు. మహిళా భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని.. అందుకోసం షీ టీమ్స్‌తో నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు దొంగతనాలు, మొబైల్ స్నాచింగ్, జేబుదొంగలపై ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు. గత బోనాల్లో 644 మంది ఆకతాయిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. బోనాల ఊరేగింపులు, పోతురాజుల విన్యాసాలు, ఘటాల ఊరేగింపులకు ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని వివరించారు. ఆలయాల పరిసరాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని నగర సీపీ వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.

## ముద్రగడ పద్మనాభ రెడ్డి కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు పిలుపుతో టీడీపీలో చేరిన ఆయన.. ఎన్టీఆర్ కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. తన కంచుకోట అయిన ప్రత్తిపాడు నుంచి వరుస విజయాలు సాధిస్తూ, నాటి కాలంలోనే కాపు సామాజికవర్గంలో తిరుగులేని మాస్ లీడర్‌గా ఎదిగారు. ముద్రగడ కేవలం ఎన్నికల రాజకీయాలకే పరిమితం కాకుండా, కాపు సామాజికవర్గ ప్రయోజనాల కోసం చేసిన పోరాటాలు ఆయనను ఒక బలమైన ఉద్యమ నేతగా మార్చాయి. ముఖ్యంగా 1990ల కాలంలోనూ, ఆ తర్వాత 2016లో తుని వేదికగా ఆయన నడిపించిన కాపు రిజర్వేషన్ల ఉ ద్యమం రాష్ట్ర రాజకీయాలను తీవ్రంగా కుదిపేసింది. కాపులను బీసీ జాబితాలో చేర్చాలనే ఒకే ఒక్క ఎజెండాతో ఆయన సాగించిన ఆమరణ నిరాహార దీక్షలు, రైలు రోకోలు, పాదయాత్రలు కోస్తా ఆంధ్రాలో తీవ్ర సంచలనం సృష్టించడమే కాకుండా నాటి ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టాయి.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి మళ్లీ వార్తల్లో నిలిచారు. ఆ ఎన్నికల ప్రచార పర్వంలో పిఠాపురం నుంచి పోటీ చేసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఓడిస్తానని, ఒకవేళ ఓడించలేకపోతే తన పేరు మార్చుకుంటానని ముద్రగడ బహిరంగంగా సవాల్ విసిరారు. ఎన్నికల ఫలితాల్లో పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి తన పేరును ముద్రగడ పద్మనాభం నుండి ముద్రగడ పద్మనాభ రెడ్డి గా అధికారిక గెజిట్ ద్వారా మార్చుకుని అంద్రనీ ఆశ్చర్యపోయారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో మొదట్లో ఆయన అత్యంత పవర్‌ఫుల్ లీడర్‌గా వెలిగినప్పటికీ, కాలక్రమేణా మారుతున్న రాజకీయ సమీకరణాలు ఆయన ఇమేజ్‌ను ప్రభావితం చేశాయి. కుల రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని పదవుల కోసం ఆశపడ్డారనే విమర్శలు, తరచూ పార్టీలు మారడం , స్వార్థపూరిత రాజకీయాలకు ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు రావడంతో రానురాను ఆయన రాజకీయ హవా తగ్గిపోయింది. చివరి రోజుల్లో ఆయన ఒంటరిగానే మిగిలిపోయారు. ఏదేమైనా, కోస్తా పాలిటిక్స్‌ను దశాబ్దాల పాటు శాసించిన ఒక వివాదాస్పద , పట్టుదల కలిగిన నేతగా ముద్రగడ పద్మనాభ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు.

ముద్రగడ పద్మనాభం ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శాసనసభ్యుడిగా, లోక్ సభ సభ్యుడిగానే కాకుండా ప్రజా నాయకుడిగా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడారని కొనియాడారు . మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా జీవితంలో ముద్రగడ పద్మనాభం పోషించిన పాత్ర చిరస్మరణీయమని, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. దేశంలో ఎంతో ప్రభావం చూపించిన విలక్షణ నాయకత్వ లక్షణాలు ఉన్న గొప్ప నాయకులు ముద్రగడ అని అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ఆయన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ తనదైన ముద్ర వేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. ముద్రగడ పద్మనాభం మరణం రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్న మహేష్ కుమార్ గౌడ్.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మరణం పట్ల బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఆయన తనదైన ముద్ర వేసి, కాపు సామాజిక వర్గ హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా ప్రజలకు సేవలందించిన ఆయన రాజకీయ ప్రస్థానం చిరస్మరణీయమై నదన్నారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల రాజకీయాలకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అనుచరులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు హరీష్‌రావు. ముద్రగడ్డ పద్మనాభం మరణపై రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'ఆయన మరణ వార్త ఎంతో దిగ్భ్రాం÷-రతికి గురి చేసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అని సంతాపం వ్యక్తం చేశారు.

## సౌదీపై హౌతీల ప్రతీకార దాడులు

మొదటిపేజీ తరువాయి..

జరిగినట్లు ఎలాంటి సమాచారం లేనప్పటికీ, నష్టం వివరాలను సౌదీ అరేబియా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. మరోవైపు హౌతీ తిరుగుబాటుదారులపై సైనిక చర్యలు ప్రారంభించే ముందు అమెరికాను సౌదీ మద్దతు కోరినట్లు ఓ మీడియా కథనం వెల్లడించింది. 2022 తర్వాత సౌదీ, హౌతీ మధ్య మళ్లీ ఘర్షణ తలెత్తడంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది.


ఇరాన్‌కు చెందిన మహాన్ ఎయిర్ విమానం హౌతీల ఆధీనంలోని సనా విమానాశ్రయంలో దిగడంతో తాజా వివాదం మొదలైంది. ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరైన హౌతీ ప్రతినిధి బృందాన్ని తీసుకొచ్చిన ఆ విమానం ద్వారా ఆయుధాలు, క్షిపణి విడిభాగాలు లేదా ఇరాన్ సైనిక సిబ్బంది తరలించే అవకాశం ఉందని సౌదీ అనుమానించినట్లు నివేదిక పేర్కొంది. అమెరికా అధికారులు మహాన్ ఎయిర్‌ను ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌తో అనుబంధం ఉన్న సంస్థగా అభివర్ణించినట్లు వెల్లడించింది. తిరుగు ప్రయాణంలో ఉన్న ఆ విమానం సనా విమానాశ్రయానికి చేరకుండా సౌదీ బలగాలు రన్‌వేపై దాడులు నిర్వహించాయి. దీంతో విమానం దారి మళ్లించి ఎర్ర సముద్ర తీరంలోని అల్ హుదైదా విమానాశ్రయంలో దిగినట్లు సమాచారం యెమెన్‌లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రభుత్వం కూడా ఇరాన్ విమానం యెమెన్ భూభాగాన్ని ఉ పయోగించకుండా అడ్డుకోవడానికే ఈ దాడి చేపట్టినట్లు పేర్కొంది. సనా విమానాశ్రయంపై దాడి జరిగిన కొద్ది గంటల్లోనే హౌతీలు సౌదీ అరేబియాలోని అభా విమానాశ్రయంపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు నిర్వహించారు. సౌదీ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్య చేపట్టినట్లు హౌతీ ప్రతినిధులు ప్రకటించారు. హౌతీల సైనిక ప్రతినిధి యాహ్యా సరీ, సనా విమానాశ్రయంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసే వరకు సౌదీ గగనతలంలో విమానాలు నడపవద్దని ఎయిర్‌లైన్లకు హెచ్చరిక జారీ చేశారు. ఈ దురాక్రమణకు తగిన సమాధానం లేదా శిక్ష తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు. రోగులు, ప్రజలను తీసుకొస్తున్న, తీసుకెళ్తున్న మానవతా విమానాలకు అడ్డుకోవడమే సనాలో జరిగిన దాడుల లక్ష్యమని ఆరోపించారు.యెమెన్‌లోని ఇరాన్ మద్దతుగల హౌ తీ తిరుగుబాటుదారులపై సైనిక చర్యలు ప్రారంభించే ముందు సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతు కోరినట్లు ఓ మీడియా కథనం వెల్లడించింది. సౌదీ చేపట్టిన చర్యలకు ట్రంప్ కూడా అంగీకారం తెలిపినట్లు అమెరికా అధికారులను ఉటంకిస్తూ ఆక్సియోస్ నివేదించింది. అనంతరం సౌదీ బలగాలు హౌతీల నియంత్రణలోని ప్రాంతాలపై దాడులు ప్రారంభించాయి.ఈ పరిణామాలపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. యెమెన్‌తో పాటు మొత్తం పశ్చిమాసియా ప్రాంతం మరోసారి తీవ్ర ఘర్షణల దిశగా వెళ్లే ప్రమాదం ఉందని ఐరాస రాజకీయ వ్యవహారాల సహాయ ప్రధాన కార్యదర్శి ఖాలిద్ ఖియారి హెచ్చరించారు. అన్ని పక్షాలు ఐరాస ఆధ్వర్యంలో జరిగే చర్చల్లో పాల్గొని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.2014లో హౌతీలు యెమెన్ రాజధాని సనాను స్వాధీనం చేసుకోవడంతో అంతర్యుద్ధం ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వానికి మద్దతుగా 2015లో సౌదీ అరేబియా నేతృత్వంలోని కూటమి యుద్ధంలో జోక్యం చేసుకుంది. 2022లో ఐరాస మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత పరిస్థితులు కొంత శాంతించాయి. ఇంతకాలం పెద్దగా ఘర్షణలు జరగలేదు. అయితే తాజా దాడులతో ఇరుపక్షాల మధ్య ఉ ద్రిక్తతలు పెరిగాయి.

## పశ్చిమాసియా దేశాలతో భారీ పెట్టుబడులు



మొదటిపేజీ తరువాయి..

సమయంలోనే పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారాయి. అమెరికా బలగాలు ఇరాన్‌లోని పలు కీలక లక్ష్యాలపై దాడులు జరపగా, అందుకు ప్రతిగా ఇరాన్ అమెరికా మిత్రదేశాలు, హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగింది. దీంతో ఇటీవల కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం అమలుపై సందేహాలు నెలకొన్నాయి. ప్రపంచ ఇంధన సరఫరాలో హర్మూజ్ జలసంధికి అత్యంత కీలక స్థానం ఉంది. ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంగా రవాణా అయ్యే ముడి చమురు, సహజ వాయువులో దాదాపు ఐదో వంతు ఈ మార్గం ద్వారానే వెళ్తుంది. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరాన్ నౌకలపై దాడులు, హెచ్చరికలతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగించింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలతో పాటు ఎరువులు, ఇతర వస్తువుల ధరలు కూడా పెరిగాయి. తాత్కాలిక ఒప్పందం ప్రకారం హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచి నౌకల రాకపోకలను సాధారణ స్థితికి తీసుకురావాల్సి ఉంది. అయితే ఇరాన్ మళ్లీ కొన్ని వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడంతో పరిస్థితి మళ్లీ ఉద్రిక్తంగా



మారింది. అమెరికా నియంత్రణలో ఉన్న సముద్ర మార్గంలో ప్రయాణిస్తున్న నౌకలపై కూడా దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని అవసరమైతే బలప్రయోగంతో తెరిపిస్తామని అమెరికా హెచ్చరించింది. అయితే ఇందుకు భారీ స్థాయిలో నౌకాదళం, అవసరమైతే వేలాది మంది భూసేన అవసరమవుతుందని భద్రతా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఇరాన్ తీర ప్రాంత రక్షణ వ్యవస్థలు, క్షిపణి కేంద్రాలు, డ్రోన్ స్థావరాలు, సముద్ర సైనిక సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జరిగిన నష్టం వివరాలను ఇరాన్ వెంటనే వెల్లడించలేదు. వాణిజ్య నౌకలపై దాడి చేసే ఇరాన్ సామర్థ్యాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని అమెరికా సైన్యం తెలిపింది. దీనికి ప్రతిగా ఇరాన్ బహ్రెయిన్, జోర్డాన్ ప్రాంతాలపై దాడులు జరిపినట్లు సమాచారం. అలాగే హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తున్న మూడు ఆయిల్ ట్యాంకర్లను లక్ష్యంగా చేసుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన రెండు ట్యాంకర్లలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒక నావికుడు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడినట్లు ఎమిరేట్స్ రక్షణ శాఖ ప్రకటించింది. దీనికి తగిన ప్రతిస్పందన ఇస్తామని యూఏఈ హెచ్చరించింది. ఒమన్ తీరానికి సమీపంలో ప్రయాణిస్తున్న డచ్ కంపెనీకి చెందిన ఒక ట్యాంకర్‌పైనా దాడి జరిగింది. నౌక ఇంజిన్ గదిలో మంటలు చెలరేగినా సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారని కంపెనీ వెల్లడించింది. హెచ్చరికలను పట్టించుకోకుండా ప్రయాణించిన నౌకలనే లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది. ఇక బహ్రెయిన్‌లో అమెరికా ఐదో నౌకాదళ స్థావరం ఉండటంతో అక్కడ పలుమార్లు క్షిపణి హెచ్చరిక సైరన్లు మోగాయి. జోర్డాన్ వైమానిక దళం ఇరాన్ నుంచి వచ్చిన నాలుగు క్షిపణులను అడ్డుకున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో బహ్రెయిన్, కువైట్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్ గల్ఫ్ గగనతలంలో విమానాల రాకపోకలపై యూరోపియన్ యూనియన్ ఏవియేషన్ సేఫ్టీ ఏజెన్సీ హెచ్చరికలు జారీ చేసింది. క్షిపణులు, డ్రోన్లు, యుద్ధ విమానాల కదలికల కారణంగా పౌర విమానాలకు తీవ్ర ప్రమాదం ఉందని పేర్కొంది. మరోవైపు అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన 60 రోజుల తాత్కాలిక ఒప్పందం భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఈ కాలంలో శాశ్వత ఒప్పందం కుదుర్చుకోవాలని భావించినా, తాజా పరిణామాలతో చర్చలు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది. అంతేకాకుండా అమెరికా మళ్లీ ఇరాన్‌పై సముద్ర దిగ్బంధనాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపై రుసుములు విధించే అంశం కూడా వివాదాస్పదంగా మారింది. ఈ మార్గాన్ని నియంత్రించే హక్కు తమకే ఉందని ఇరాన్ చెబుతుండగా, అంతర్జాతీయ సముద్ర రవాణా స్వేచ్ఛకు విరుద్ధంగా ఎలాంటి టోల్ ఫీజులు ఉండకూడదని అమెరికా వాదిస్తోంది. ఇరు దేశాల్లో ఎవరు రుసుములు విధించినా ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 87 డాలర్లకు పైగా చేరుకుంది. యుద్ధం గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు నమోదైన 120 డాలర్ల స్థాయికి ఇంకా చేరుకోకపోయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణాన్ని మరింత పెంచే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ చర్చలు ప్రారంభించేందుకు పాకిస్థాన్ సహా ప్రాంతీయ దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. పూర్తి స్థాయి యుద్ధం మళ్లీ చెలరేగకుండా కాల్పుల విరమణను పునరుద్ధరించేందుకు దౌత్యపరమైన చర్చలు కొనసాగుతున్నాయని అంతర్జాతీయ వర్గాలు చెబుతున్నాయి.

కాగా ఇరాన్ సైనిక సామర్థ్యం ధ్వంసమైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్‌పై దాడులు కొనసాగుతున్నాయని, హర్మూజ్‌కి సంబంధించిన సైనిక సామర్థ్యాన్ని నిర్వీర్యం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరినప్పటికీ, దానిని ఇరాన్ వెంటనే ఉల్లంఘించిందని ఆరోపించారు. ఇరాన్‌పై అమెరికా మళ్లీ సైనిక చర్యలు ప్రారంభించినట్లు అధికారికంగా కాంగ్రెస్‌కు తెలియజేశారు. జూలై 7 నుంచి ఇరాన్‌పై సైనిక చర్యను తిరిగి ప్రారంభించినట్లు యూఎస్ కాంగ్రెస్‌కు లేఖ పంపిన ఆయన, హర్మూజ్‌లో నౌకలపై ఇరాన్ దాడులకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దౌత్యపరమైన పరిష్కారాల కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించి ఒప్పందం కుదుర్చుకున్నా, గతవారం ఇరాన్ మూడు నౌకలపై దాడి చేసిందని ట్రంప్ ఆరోపించారు.మరోవైపు హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే ఇతర దేశాల వాణిజ్య నౌకల నుంచి 20శాతం టోల్ వసూల్ చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుండబద్దలు కొట్టారు. ఇరాన్ దాడుల నుంచి నౌకలకు రక్షణ కల్పిస్తున్నందుకు గాను తాము చేస్తున్న ఖర్చులను తిరిగి వసూల్ చేసుకుంటామని తేల్చిచెప్పారు. ఓవల్ ఆఫీస్‌లో మాట్లాడిన ట్రంప్, ఇరాన్‌పై ఈ రాత్రి భీకర దాడులు చేయనున్నట్లు తెలిపారు. ఇరాన్‌ను ఇప్పటికే పూర్తిగా దెబ్బతీశామన్నారు. ఇరాన్ ఓడరేవులపై మళ్లీ దిగ్బంధనం విధిస్తున్నామని, అయితే ఇతర దేశాల నౌకల రాకపోకలకు హర్మూజ్‌లో ఏ ఇబ్బంది ఉండదని స్పష్టంచేశారు.పరిస్థితి వేగంగా మారుతోంది. మేము ఇరాన్ సైనిక శక్తిని ధ్వంసం చేశాము. వారిపై తీవ్రమైన దాడులు చేస్తున్నాము. ఇటీవల ఒక ఒప్పందం కుదిరింది, అంతా పూర్తయింది. కానీ ఆ ఒప్పందంలో తమకు నచ్చని అంశం ఏదో ఉందని గ్రహించి, వారు వెంటనే దానిని రద్దు చేసుకున్నారు. వారి ఆలోచనా విధానం వేరుగా ఉంటుంది. మేము దానిని సహించబోము. వాళ్లు (ఇరాన్) నిజంగా పిచ్చివాళ్లు. నేను ఖర్చులను తిరిగి రాబట్టాలని అనుకుంటున్నాను. ఎందుకంటే మనం ప్రపంచంలోనే సంపన్నమైన ప్రాంతానికి రక్షణ కల్పిస్తున్నాము. మనం భారీగా డబ్బు ఖర్చు చేస్తున్నాము. అందుకే మనం చేస్తున్న దానికి మనకు వారు తిరిగి చెల్లించాల్సిందే. మన సాయం పొందుతున్న దేశాల నుంచే మనం ఆ రక్షణ ఖర్చులను తిరిగి రాబట్టుకుంటున్నాం. మనకు ఎవరి అవసరం లేదు. ప్రపంచంలోని ఏ ఇతర దేశం కంటే కూడా మన దగ్గరే అత్యధిక చమురు నిల్వలున్నాయి. వెనెజువెలాను కూడా కలిపితే ప్రపంచ సరఫరాలో 50 శాతానికి పైగా చమురు మన దగ్గరే ఉంది. వారి (గల్ఫ్) చమురు మనకు అవసరం లేదు. కానీ మన మిత్ర దేశాలకు రక్షణ కల్పించే కోణంలో మనం ఇది చేస్తున్నాం. ఇందులో ఇజ్రాయెల్, సౌదీ, ఖతార్, యూఏఈ ఉ న్నాయి. మనమే వీరందరికీ రక్షణ కల్పిస్తున్నాం. ఈ రక్షణ బాధ్యతను మనం ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

## తెలంగాణ తెలుగు అకాడమీ నూతన డైరెక్టర్ నియామకం

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు భాషా పరిరక్షణ, పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక భూమిక పోషించే తెలుగు అకాడమీ సారథ్య బాధ్యతలను ఆచార్య భట్టు రమేష్ కు అప్పగించడం పట్ల పలువురు విద్యావేత్తలు ఆచార్యులు పరిశోధకులు గిరిజన సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆచార్య భట్టు రమేష్ కు ఉన్నత విద్యారంగంలో మూడు దశాబ్దాలకు పైగా బోధనానుభవం ఉంది. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో రెండు పర్యాయాలు రిజిస్ట్రార్‌గా అత్యుత్తమ సేవలందించారు. వీటితో పాటు జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతిగా, గిరిజన అధ్యయన శాఖ అధిపతిగా, విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యుడిగా పలు కీలక బాధ్యతలను నిర్వర్తించారు. గిరిజన సామాజిక నేపథ్యం నుండి వచ్చిన ఆచార్య రమేష్ జానపద, గిరిజన సంస్కృతుల పరిరక్షణకు విశేష కృషి చేశారు. తన కెరీర్‌లో పలు మేజర్, మైనర్ పరిశోధన ప్రాజెక్టులను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారు. అనేక అంతర్జాతీయ, జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు. జానపద గిరిజన విజ్ఞానానికి సంబంధించి 30కి పైగా పరిశోధనా గ్రంథాలకు ఎడిటర్‌గా వ్యవహరించారు. కాగా 7 పుస్తకాలను సొంతంగా ప్రచురించారు. ÷ురిజన బాలల కోసం 'బంజారా భారతి', 'బంజారా గణితం' వంటి పాఠ్యపుస్తకాల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఆయన పర్యవేక్షణలో పలువురు పరిశోధకులు ఎంఫిల్, పిహెచ్.డి పట్టాలను అందుకున్నారు.

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

మన్సుక్ మాండవియాను రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలు కలిసి ధన్యవాదములు తెలిపారు. 2026లో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణను ప్రకటించిన అనంతరం హైదరాబాద్ కు వచ్చిన కేంద్రమంత్రి మన్సుక్ మాండవియను మంత్రి వాకిటి శ్రీహరి కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కేంద్రం ప్రోత్సాహంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను క్రీడారంగంలో అగ్రగామిగా నిలుపుతామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేసారు.

## బద్రీనాథ్ ఆలయ విరాళాల లెక్కింపులో అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

హాజరుపర్చి పోలీసు కస్టడీ కోరనున్నట్లు అధికారులు తెలిపారు. జులై 2వ తేదీన ఆలయ కానుకల లెక్కింపు సమయంలో భారీగా అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారణ ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీ పరిశీలనలో ప్రమోద్ నౌటియాల్ నగదు లెక్కింపు గది నుంచి తన వ్యక్తిగత కార్యాలయానికి పలుమార్లు వెళ్లినట్లు గుర్తించారు. ఈ కేసు విచారణలో రూ.500, రూ.100 నోట్ల కట్టలు, బంగారు, వెండి నాణెలిలు, శాలిగ్రామ శిలలను దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ఆలయ విరాళాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలను, పద్ధతులను పూర్తిగా ఉ ల్లంఘించినట్లు ః౹ఐ÷ుఅ అంతర్గత నివేదికలో కూడా ప్రాథమికంగా పేర్కొంది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం సీరియస్ అయింది. ఈ క్రమంలోనే గర్వాల్ డివిజనల్ కమిషనర్ నేతృత్వంలో ముగ్గురు సభ్యులతో ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉండగా, కేదార్‌నాథ్ ఆలయ నిధుల వినియోగంలోనూ అక్రమాలు వెలుగుచూశాయి. వీఐపీల వసతి, భోజనాల పేరిట నిబంధనలకు విరుద్ధంగా నిధులు విడుదల చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో మాజీ మేనేజర్, ఇన్‌చార్జ్ అధికారి, మాజీ సీఈఓలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు తన సస్పెన్షన్, ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ ప్రమోద్ నౌటియాల్ ఉత్తరాఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ జులై 16వ తేదీన జరగనుంది.



**CHANGE OF NAME**

I, **MEHARUNNISA NIKHHAT, W/O MOHAMMAD ABDUL MUJEEB** (Old Name) born on 20-08-1968 at Bhainsa earlier was holding passport no. **R4150903,** DT: 17-11-2017 hereby changing my name and henceforth in future I would be known as **MEHARUNNISA NIKHAT, W/O MOHAMMAD ABDUL MUJEEB** (New name) H.No. 2-4-83 Kolipura, Adilabad- 504001 Telangana.

**DECLARANT.**
**MEHARUNNISA NIKHAT**
**W/O MOHAMMAD ABDUL MUJEEB**

**Place : Adilabad**
**Date : 14-07-2026**

## మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్‌ను పరామర్శించిన ఖానాపూర్ ప్రెస్ క్లబ్ నాయకులు



**ఖానాపూర్ జూలై 14 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మాజీ శాసన సభ్యురాలు అజ్మీర రేఖ నాయక్ ఇటీవల కుడి కాలుకు హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరిగింది. గత వారం పాటు ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఖానాపూర్ మంగళవారం విచ్చేసిన సందర్భంగా ఖానాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ గౌరవ అధ్యక్షులు రాచమల్ల రాజశేఖర్ సమన్వయకర్త మంత్ర రాజ్యం దేవేందర్ సీనియర్ పాత్రికేయులు అలవాల శ్రీనివాస్ కోశాధికారి మధిరే శ్రీనివాస్ బండపాటి సంతోష్ ఆమంద శంకర్ ప్రణీంద్ర ఉపేంద్ర దండు సతీష్ తో పాటు కడం పాత్రికేయులు రవి, దశి తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొని పరామర్శించి ఆరోగ్య తెలుసుకున్నారు

## 6 వార్డులో పారిశుద్ధ పనులు చేపట్టిన మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షోయేబ్ హుస్సేన్



**ఖానాపూర్ జూలై 14 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో గల న్యూ మొగల్పుర ప్రాంతంలో పరిశుద్ధ పనులను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ షో యెబ్ హుసేన్ చేపట్టారు ఈ సందర్భంగా ప్రొక్లైన్ సహాయంతో చాలా కాలంగా పేరుకుపోయిన మురికి కాలులతోపాటు పరిసర ప్రాంతాల్లో పెరిగిన చెట్లను చేదారాన్ని శుభ్రం చేశారు రానున్న వర్షాకాలంని దృష్టిలో ఉంచుకొని మురికి కాలువలు ఎక్కడికక్కడ పోరాటంతో పాటు ఆ ప్రాంత ప్రజలకు అనారోగ్యాలు శోకకుండా చర్యలు తీసుకున్నట్లు వైస్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సనిటేషన్ ఇన్స్పెక్టర్ పోశెట్టి పారిశుద్ధ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్‌ను పరామర్శించిన టిపిసిసి కార్యదర్శి అదిత





**ఖానాపూర్ జూలై 14(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్ ఇటీవల అనారోగ్యం రీత్య హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకున్నారు విషయం తెలుసుకున్న టీపీసీసీ మహిళా కార్యదర్శి బెస్త అదిత ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ నివాసంలో కలిసి మంగళవారం ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రేఖ నాయక్ భర్త అజ్మీర శ్యాం నాయక్ దంపతులను తొలిసారి ఖానాపూర్ విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించారు త్వరలో కోలుకొని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాన్ని ప్రజల్లో చాటి చెప్పాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి ఆంధ్ర,అండమాన్ ఇంచార్జ్ అదిత అన్నారు కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగా మాజీ చైర్మన్ మల్లేష్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా,రాజేశ్వర్ రెడ్డి ప్రసాద్ లచ్చన్న సత్తన్న విజయ్ రాజనర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి) :** యాదగిరిగుట్ట మండలానికి చెందిన మండలి సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్‌పై యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చౌకాడి శివచరణ్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, ఆయనను వెంటనే పదవి నుంచి తొలగించాలని పలువురు మంచిర్యాల జిల్లా బిసి నాయకులు మంగళవారం ఒక సమావేశం లో డిమాండ్ చేశారు. మహిళా ప్రజాప్రతినిధిపై అవమానకరంగా మాట్లాడడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈశ్వరమ్మ యాదవ్‌కు శివచరణ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించడం ఏమాత్రం సమంజసం కాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పార్టీ నాయకత్వం వెంటనే స్పందించి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుడమల లింగయ్య, నాయకులు శాఖపురి భాస్కర్, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ 217లో ఓటర్ల లెక్కింపు, నమోదు పనులు

### – ఎంఆర్వో రియాజ్ అలీ పర్యవేక్షణలో ఇంటింటి సర్వే



**ఆసిఫాబాద్, జూలై 14 ప్రజా జ్యోతి :** ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో బూత్ నంబర్ 217 పరిధిలో ఓటర్ల లెక్కింపు, నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆసిఫాబాద్ మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో) రియాజ్ అలీ క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి నమోదు ప్రక్రియను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా ఎంఆర్వో రియాజ్ అలీ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటరు జాబితా నుంచి ఎవరి పేరు కూడా మినహాయించకుండా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# కడం, దస్తురాబాద్, మండలాల్లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

### – కేజీబీవీ లలో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పిస్తూ, మెరుగైన విద్యను అందించాలి
### – ఎస్ఐఆర్ ఫారముల డిజిటలైజేషన్ వెంటనే పూర్తి చేయాలి. కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాలు





**ఖానాపూర్ జూలై 14 (ప్రజా జ్యోతి) నిర్మల్** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్, కడెం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనల్లో కేజీబీవీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ, ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన చేపట్టారు. ముందుగా కేజీబీవీ ను (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని) తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ, ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థులు, అధికారుల సంఖ్య, ప్రస్తుత హాజరు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం దస్తురాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వసతులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, రోజువారీగా సరాసరి ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య చికిత్సలు, వైద్యులు, సిబ్బంది సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు చికిత్సలు అందించాలన్నారు. లఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం దస్తురాబాద్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు. మొత్తం ఓటర్ల సంఖ్య, పంపిణీ పూర్తిచేసిన ఎన్యూమరేషన్ ఫారముల డిజిటలైజేషన్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ ప్రక్రియ వెంటనే ముగించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కడెం మండలంలో పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని కేజీబీవీని తనిఖీ చేశారు. పదవతరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. పలు విషయాల్లో విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి, విద్యార్థులకు పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. సమాధానాలు చెప్పిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు వైద్యులంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ చికిత్సలు అందించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, తహసిల్దార్లు కనక యాదవ రావు, ఖాజా మొయినుద్దీన్, ఎంఈఓ లు గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, దస్తురాబాద్ సర్పంచ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వాస్తవ లాభాలు వెంటనే ప్రకటించాలి

### – లాభాల్లో 40 శాతం కార్మికులకు చెల్లించాలి – టీఎన్‌టీయూసీ నాయకులు
### – లేనిపక్షంలో అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరిక





**మంచిర్యాల, 14, జూలై (ప్రజాజ్యోతి) :** సింగరేణి కాలరీస్ కంపెనీ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు రావాల్సిన లాభాల వాటాను ఆలస్యం లేకుండా చెల్లించాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ) నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నప్పటికీ లాభాల వివరాలు ప్రకటించకపోవడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొందని అన్నారు. బెల్లంపల్లిలోని టీఎన్‌టీయూసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రీజియన్ స్థాయి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, సింగరేణి ప్రగతికి కార్మికులే పునాదులని అన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం ఉండగా, సుమారు 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారని తెలిపారు. ఈ నేపథ్యంలో కంపెనీకి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, కార్మికులకు లాభాల్లో 40 శాతం వాటాను చెల్లించే తేదీని వెంటనే ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. గత ఏడాది కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల లాభాల వాటా చెల్లించారని, ఈసారి ఆ మొత్తాన్ని రూ.10 వేల వరకు పెంచి ఇవ్వాలని కోరారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కనీసం రూ.26 వేల వేతనం తగ్గకుండా చెల్లించాలని, లేదంటే వారిని శాశ్వత ఉద్యోగులుగా నియమించాలని యాజమాన్యాన్ని కోరారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సొంతింటి పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. గతంలో బోర్‌వెల్ సర్వేల ద్వారా బొగ్గు నిల్వలు గుర్తించిన శ్రావణ్‌పల్లి, కేటీకే-6, గోలేటి, మహావీర్‌ఖని ప్రాంతాల్లో కొత్త గనుల ఏర్పాటుకు అవసరమైన అటవీ అనుమతులు సాధించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి కార్మికులకు లాభాల వాటా చెల్లించకపోతే టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.మణి రామ్ సింగ్, ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ, బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి డి. చంద్రమౌళి, శ్రీహరి, మందమరి ఏరియా బ్రాంచ్ కార్యదర్శి గడిపల్లి శంకర్, ఎం.డి. పాషా, పి.రమేష్, ఎస్ఆర్‌పీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రఘుపతి, ఆవుల సుధాకర్, పి.రాజిరెడ్డి, రాజగోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఓ.జీవరత్నం, బొల్లు మల్లయ్య, గజ్జల దుర్గయ్య, ఎం.డి. అస్గర్, కన్నూరి శ్రీనివాస్, ఎస్. పాండే, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో అధికారిక ఇసుక రీచ్‌లు అందుబాటులోనే అక్రమ ఇసుక రవాణా, నిల్వపై కఠిన చర్యలు

### సహాయ సంచాలకులు జగన్మోహన్ రెడ్డి హెచ్చరిక



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధికారిక ఇసుక రీచ్‌లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని గనులు మరియు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ముల్కల, తాళ్లపల్లి, ఇందారం, బతుకమ్మ వాగు, కొల్లూర్ ఇసుక రీచ్‌ల నుంచి "మన ఇసుక వాహనం" సేవల ద్వారా ప్రజలు తమ ఇంటి నిర్మాణాలు, ఇతర గృహ అవసరాల కోసం అవసరమైన ఇసుకను అధికారికంగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులు చేపట్టే వారు అవసరమైన ఇసుకను ముందుగానే ఆర్డర్ చేసి తమ ఇళ్ల వద్ద నిల్వ చేసుకోవాలని సూచించారు. వరదల కారణంగా తాత్కాలికంగా ఇసుక రీచ్‌ల కార్యకలాపాలు నిలిచిపోయే పరిస్థితుల్లో ముందుగానే నిల్వ చేసుకున్న ఇసుక నిర్మాణ అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేయడం, నిల్వ చేయడం లేదా అలాంటి కార్యకలాపాలకు సహకరించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సహాయ సంచాలకులు జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు తప్పనిసరిగా ప్రభుత్వ అధికారిక "మన ఇసుక వాహనం" సేవల ద్వారానే ఇసుకను కొనుగోలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# 39వ డివిజన్ ప్రజలకు కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ విజ్ఞప్తి

### ఎస్ఐఆర్ ఓటరు ఫారం నింపి ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపు



**మంచిర్యాల, 14,జూలై (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 39వ డివిజన్ పరిధిలోని ప్రజలందరూ తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఓటరు ఫారం నింపి సమర్పించాలని కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ కోరారు. ఓటరు ఫారాలు అందని వారు లేదా ఫారం నింపడంలో ఏవైనా సందేహాలు ఉన్న వారు సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు)లిను సంప్రదించాలని ఆమె సూచించారు. బూత్ నంబర్ 200 (రైజింగ్ సన్ స్కూల్)కు బీఎల్ఓ సరూప (9676502970), బూత్ నంబర్ 203 (పోచమ్మ స్కూల్)కు బీఎల్ఓ వాసవి (998 9134134), బూత్ నంబర్ 204 (సెంట్ పాల్ స్కూల్)కు బీఎల్ఓ సుజాత (8919860574) అందుబాటులో ఉంటారని తెలిపారు. వీరి వద్ద ఓటరు ఫారాలు కూడా లభిస్తాయన్నారు. అదేవిధంగా, ఎస్ఐఆర్ ఫారం నింపడంలో సహాయం అందించేందుకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రెండు సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒకటి అశోక్ రోడ్డులోని సుజాత అంగన్‌వాడీ స్కూల్ సమీపంలో (రేషన్ డీలర్ స్వప్న ఇంటి దగ్గర), మరొకటి సున్నంబట్టి ప్రాంతంలో రౌతు రవి ఇంటి సమీపంలో పనిచేస్తాయని వివరించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును పరిరక్షించుకునేందుకు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఫారం నింపి సమర్పించాలని కార్పొరేటర్ పూదరి సునీత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం తనను నేరుగా సంప్రదించాలని ఆమె తెలిపారు.

## టిసిసిబిఈఏ ప్రధాన కార్యదర్శిగా లవడే సంతోష్ నాయక్



**అదిలాబాద్ టౌన్, జూలై 14 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఉద్యోగులకు సంబంధించిన తెలంగాణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టిసిసిబిఈఏ) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఇటీవలే ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బి.బాలరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా లవడే సంతోష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా అజ్మీర రాజేందర్, ఎస్ కే ఇమ్రాన్, స్రవంతి రాణి, కోశాధికారిగా డి.అశోక్ మహిళా విభాగం కార్యదర్శిగా సిహెచ్ ప్రజ్ఞ, డైరెక్టర్లుగా వి.సుకన్య, పి.కృష్ణకుమార్, జి.శ్రీనివాస్, పి.సాయి చరణ్, మొయిన్ అలీ, వికాస్ శర్మ, కోసేరావు, రాజ్ కుమార్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను, కార్యవర్గ సభ్యులను తోటి సహకార బ్యాంక్ మిత్రులు అభినందించారు.

## ఎండుతున్న సోయా పంటలు..

### వాన కోసం రైతుల ఎదురుచూపులు



**బాసర జూలై 14(ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని రైతులు ప్రధానంగా వర్షాధార వ్యవసాయంపైనే ఆధారపడుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలతో ఉత్సాహంగా సుమారు 1,500 ఎకరాలకు పైగా సోయా పంటను సాగు చేశారు. అయితే గత రెండు వారాలుగా వర్షాలు లేకపోవడంతో పొలాల్లో పంటలు ఎండుముఖం పడుతున్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరో వారం రోజులపాటు కూడా వర్షాలకు అనుకూల పరిస్థితులు కనిపించకపోవడంతో పంటల పరిస్థితి మరింత దిగజారుతుందేమోనని అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. సకాలంలో వర్షాలు కురిస్తేనే పంటలు కోలుకునే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాల కోసం రైతులు, మహిళలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వరుణుడు కరుణించి వర్షాలు కురిపించాలని ప్రార్థిస్తూ మంచి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

## ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి

### – తహసీల్దార్ పవన్‌చంద్ర



**బాసర జూలై 14(ప్రజా జ్యోతి) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాలను బుధవారంలోగా తప్పనిసరిగా సమర్పించాలని తహసీల్దార్ పవన్‌చంద్ర ఓటర్లకు సూచించారు. మండల కేంద్రంలో ఇప్పటివరకు 71 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారని తెలిపారు. మిగిలిన ఫారాలను గడువులోపు సమర్పిస్తే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా ఉండేందుకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వద్ద ఉన్న ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ ప్రకాష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ముడుపులకు ముడిపడేన విద్యావ్యవస్థ?




**కొమరం భీం జిల్లా ప్రతినిధి (వాంకిడి) జులై 14 ప్రజా జ్యోతి :** పేద గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఆయా పథకాలు ప్రవేశ పెడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించే లక్ష్యంతో పని చేస్తున్న కొమురం భీం జిల్లాలో అందుకు భిన్నంగా జిల్లాలో పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మిగిలిన పరిస్థితి ప్రభుత్వం ప్రత్యేక నిబంధనలు ఉన్నప్పటికీ విద్యా వ్యవస్థలో ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి ఎవరిష్టం వారిదిపై అధికారుల పర్యవేక్షణ లోపం కింది సాయి సిబ్బందిపై అధికారులకు ముడుపులు చెల్లిస్తూ విద్య నందించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించని వైనం వాంకిడి మండలంలో ఏజెన్సీ నాన్ ఏజెన్సీ ప్రాంతాలలో పాఠశాలల పరిస్థితి ధననీయం కొన్ని పాఠశాలకు ఉపాధ్యాయులు లేకపోవడం డిప్టేషన్లు సెలవుల పేరుతో పై అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు పై అధికారుల పర్యవేక్షణలో నాణ్యత లేకపోవడం పలు అనుమానాలకు కలగక మానని పరిస్థితి వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించని పై అధికారుల పేరుతో కాలుయాపన చేస్తూ పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మిగులుతున్న వైనం తక్షణమే ప్రభుత్వం స్పందిస్తూ విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పాటించని ఉపాధ్యాయుల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ చేసి నాణ్యమైన విద్య అదే విధంగా చూడాలని కోరిన స్థానికులు.

## మంటల్లో జీవనాధారం.. అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే భరోసా

- రూ.3.5 లక్షల మేర నష్టం వాటిల్లిందన్న పండ్ల వ్యాపారి
- నష్టం వివరాలపై అధికారులకు నివేదిక పంపనున్నట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెల్లడి

వనపర్తి, జూలై 14 (ప్రజాజ్యోతి): పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో బోలెమోని రాధమ్మకు చెందిన పండ్ల దుకాణంలో సోమవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో భారీ ఆస్తి నష్టం సంభవించింది. ప్రమాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం ఘటనాస్థలికి చేరుకుని బాధిత



కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రమాదంలో సుమారు రూ.3.5 లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు ఎమ్మెల్యేకు వివరించారు. బోలెమోని రాధమ్మ కుటుంబం 15 సంవత్సరాలుగా పండ్ల వ్యాపారంపైనే ఆధారపడి జీవనం సాగిస్తోందని, ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మధు మాట్లాడుతూ, జరిగిన నష్టాన్ని అంచనా వేసి పూర్తి వివరాలతో ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సాయం కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఎమ్మెల్యేతో పాటు ఘటనాస్థలిని సందర్శించి పరిశీలించారు.

## "డబ్బులు డబుల్" మోసాలకు దూరంగా ఉండండి : జిల్లా ప్రజలకు ఎస్పీ జానకి హెచ్చరిక

మహబూబ్‌నగర్, జూలై 14 (ప్రజా జ్యోతి బ్యూరో) "మీ డబ్బులు డబుల్ అవుతాయి", "సెంట్రల్ గవర్నమెంట్ గ్యారెంటీ", "100% సేఫ్ ఇన్వెస్ట్‌మెంట్" వంటి ఆకర్షణీయమైన ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టవద్దని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి జిల్లా ప్రజలకు హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు కాజేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రభుత్వం పేరుతో నడుస్తున్నట్లు చెప్పే నకిలీ పెట్టుబడి పథకాలు, అధిక లాభాలు వస్తాయని హామీ ఇచ్చే స్కీముల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి



ధృవీకరణ లేకుండా సోషల్ మీడియా పోస్టులు, లింకులు లేదా ఫోన్ కాల్స్ ఆధారంగా డబ్బులు పెట్టుబడి పెట్టరాదన్నారు. జిల్లాలో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎస్పీ తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. అనుమానాస్పద పెట్టుబడి లింకులు, సోషల్ మీడియా ప్రకటనలు లేదా ఫోన్ కాల్స్ ద్వారా డబ్బులు పెట్టాలని కోరితే వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత సంస్థ నిజమైనదేనా, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా అనే విషయాలను తప్పనిసరిగా పరిశీలించాలని ఎస్పీ పేర్కొన్నారు. తక్కువ సమయంలో డబ్బులు రెట్టింపు అవుతాయని చెప్పే పథకాల వెనుక ఎక్కువగా మోసపూరిత ఉద్దేశాలే ఉంటాయని హెచ్చరించారు. అలాగే అధికారిక ధృవీకరణ లేని లింకులను క్లిక్ చేయడం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓ టీ పీ లు, యుపిఐ పిన్ వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని సూచించారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ జానకి ప్రజలను కోరారు. ప్రజల అప్రమత్తతే సైబర్ మోసాలను నివారించే అత్యంత ప్రభావవంతమైన ఆయుధమని ఆమె స్పష్టం చేశారు.

## యాదవులపై అనుచిత వ్యాఖ్యలు.. శివచరణ్‌పై చర్యలు తీసుకోండి

- బేషరతుగా యాదవ సమాజానికి క్షమాపణ చెప్పాలి.. లేకుంటే మూల్యం తప్పదు
- అఖిల భారత యాదవ మహాసభ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మోహన్ యాదవ్

వనపర్తి, జూలై 14 (ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన పోచ బాసర ఈశ్వరమ్మ యాదవ్ పై రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని అఖిల భారత యాదవ మహాసభ వనపర్తి జిల్లా అధ్యక్షుడు సి. మోహన్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో



విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈశ్వరమ్మ యాదవ్‌ను వ్యక్తిగతంగా దూషిస్తూ, యాదవ సామాజిక వర్గాన్ని కించపరిచేలా మాట్లాడటం ఖండనీయమన్నారు. పేదలకు, యాదవులకు మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సామాజిక సేవలు అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆమెకు యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలిలో అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ద్వారా రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన యాదవుల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు. శివచరణ్ రెడ్డి వెంటనే బేషరతుగా యాదవ సమాజానికి క్షమాపణ చెప్పడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై చట్టపరమైన, క్రమశిక్షణ చర్యలు తీసుకుని పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంలో ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలని, లేకపోతే యాదవ సమాజం తీవ్రంగా స్పందించే పరిస్థితి ఏర్పడుతుందని, కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, నాగన్న యాదవ్, కురుమూర్తి యాదవ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- డీఏలు–పీఆర్‌సీ–ఓపీఎస్ అమలు చేయాలనీ ఉపాధ్యాయుల పోరుబాట..
- టీపీయూఎస్ ఆధ్వర్యంలో వనపర్తిలో ఉపాధ్యాయుల ధర్మాగ్రహ దీక్ష

వనపర్తి, జూలై 14 (ప్రజాజ్యోతి): ఉపాధ్యాయులు, విద్యాశాఖ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీపీయూఎస్ (TPUS) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సీజీ శశివర్ధన్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో సోమవారం ధర్మాగ్రహ దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేసి, 51 శాతం పీఆర్‌సీని ప్రకటించాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని, జీఓ 317 బాధితులకు న్యాయం చేయడంతో పాటు జీఓ 25ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2010కు ముందు సేవలో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు కల్పించాలని, సర్వ శిక్ష అభియాన్, కేజీబీవీ ఉపాధ్యాయులకు కనీస టైమ్‌స్కేల్ అమలు చేసి ప్రత్యేక వార్డెన్లను నియమించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్ధతి కింద వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలోనే అన్ని గ్రాంట్లు విడుదల చేయాలని,



కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టీపీయూఎస్ నాయకులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టీపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి అమరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్, రాష్ట్ర అకాడమిక్ కన్వీనర్ విష్ణువర్ధన్, కరుణ, వరలక్ష్మి, భగవద్గీత రవికుమార్, ఈశ్వర్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వెంటనే పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ల బకాయిలు విడుదల చేయాలి

-విద్యా శాఖకు ప్రత్యేక మంత్రి నియమించాలి: ఏబీవీపీ

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న11,000కోట్ల పైగా ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ల బకాయిలు విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల విడుదల చేయలేకపోవడం నిజంగా బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 3 సంవత్సరాలు అయ్యిన విద్యార్థులకు రావాల్సిన రియాబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయక పోవడం విద్యార్థుల పట్ల సీఎం ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం అని మండిపడ్డారు. ఫీజు అలాంటి వాటిని విడుదల చేయకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదని సకాలంలో స్కాలర్సిప్ విడుదల కాకపోవడంతో అనేక మంది విద్యార్థులకు సర్టిఫికేట్ అందక నిరుద్యోగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏబీవీపీ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త





బంద్ కు పిలుపునివ్వగా మంగళవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని మక్తల్,మాగనూరు, కృష్ణ ,నర్వ మండలాలో అన్ని కళాశాల బంద్ విజయవంతం కొనసాగిందని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ తెలిపారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనవడికి ఏమో పూరీలు వేసి తినిపిస్తున్నారే కానీ అదే ఈ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులుగా ఉన్న మనవడి లాంటి వాళ్లకు తినడానికి విడుదల చేయాల్సిన మెస్ ఫీజులు,చదువుకోడానికి అవసరం అయ్యే ఫీజు రీయింబర్స్మెంట్ ఫీజులు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ల గతంలో కూడా బకాయిలను విడుదల చేయకపోవడంతో రెండు జూనియర్ కళాశాలలు ఒక డిగ్రీ కళాశాల కూడా మూత పడిన సందర్భాలు మక్తల్ లో జరిగాయని అన్నారు. ఈ విధంగా స్కాలర్షిప్ పథకానికి బకాయిలను చేయడం వలన రేపటి నాడు ఆ యొక్క స్కాలర్షిప్ పథకాన్ని ఎత్తి వేయాలనే కుట్ర కు తెర లేపారేమో అన్న అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టి, బిసి విద్యార్థులకు స్కాలర్షిప్,ఫీజ్ రీయింబర్స్మెంట్ పథకం ద్వారా ఎంతో ఉపయోగం ఉందని కాలేజీల బంద్ లో ప్రైవేట్ యాజమాన్యాలు, ప్రభుత్వ యాజమాన్యాలు, తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించి బంద్ ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మక్తల్ నగర కార్యకర్తలు సందీప్,నాని,మూర్తి,అరవింద్, చక్రి,నవీన్,మాయ, అక్షయ్ మాగనూరు మండల కన్వీనర్ సాయి కిషోర్ గౌడ్,నవీన్ మధు మహేష్ అక్షయ్ ఆకాష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లాలో రూ.376.25 కోట్ల విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం

నాణ్యమైన,నిరంతరాయ విద్యుత్ సరఫరానే ప్రభుత్వ లక్ష్యమన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

గద్వాల జూలై 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన,నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉపముఖ్యమంత్రి,విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఈ లక్ష్యంతోనే పెద్ద జూపల్లి కృష్ణారావు,మత్స్య, పశుసంవర్ధక,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్,పచ్చర్ల,పుల్లూరు,మేడికొండ గ్రామాల్లో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాలను కీలక ఘట్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి,ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ,షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి,గొర్రెలు–మేకల అభివృద్ధి





ఎత్తున విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.మంగళవారం వడ్డేపల్లి మండలం శాంతినగర్ హెలిపాడ్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు,ప్రజాప్రతినిధులు,అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి,మొక్కలు బహూకరించి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం జులేకల్ గ్రామానికి చేరుకున్న ఉపముఖ్యమంత్రి,ఎక్సైజ్, పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖ మంత్రి ప్రారంభించారు.అదే కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కేంద్రంలో రూ.155 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 220/132/33 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు.తదనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన భట్టి విక్రమార్క,జోగులాంబ గద్వాల జిల్లాలో మొత్తం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభోత్సవాలు నిర్వహించడం జిల్లాకు విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధిలో సంస్థ చైర్‌పర్సన్ సరిత,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి.పాటిల్,సంస్థ డైరెక్టర్లు శివాజీ,నరసింహులు, రూరల్ జోన్ చీఫ్ ఇంజినీర్ బాలస్వామి,అదనపు కలెక్టర్లు మధుమోహన్,నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఎస్ఈ నాగరాజు,డీఈ రవిప్రసాద్,ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## అసలే వర్షాలు లేవు... ఆపై కరెంటు కోతలా

-పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలి

-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 14 (ప్రజా జ్యోతి): ఒకవైపు వర్షాకాలం సీజన్ ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇప్పటికీ సరైన వర్షాలు కురవక రైతులు తీవ్రంగా నష్టపోతుంటే, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తీవ్రమైన కరెంటు కోతలు విధిస్తూ రైతులను అధోగతిపాలు చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బలరాం రెడ్డి అన్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నారాయణపేట జిల్లా వ్యాప్తంగా



రైతులు సాగుచేసిన పత్తి,కంది,ఆముదం పంటలు ఎండిపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. దీనికి తోడు కరెంటు కోతలు అధికమై రోజులు కనీసం 8 నుంచి 10 గంటలకు కూడా కరెంటు సరఫరా లేకపోవడంతో బోరుబావుల కింద సాగుచేసిన పంటలు సైతం ఎండిపోయే దుస్థితి నెలకొందన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టింపు లేకుండా ఉండడం దుర్మార్గమన్నారు. తక్షణమే నారాయణపేట జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి రైతులకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కరెంటు కోతలు లేకుండా రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తును అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో రైతుల పక్షాన పోరాడుతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ బందోబస్తు..

పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ జానకి సమగ్ర బ్రీఫింగ్

మహబూబ్‌నగర్, జూలై 14 (ప్రజా జ్యోతి బ్యూరో) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దివిటిపల్లి గ్రామంలోని అమర రాజా గిగా కారిడార్‌లో ఏర్పాటు చేసిన సెల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభోత్సవం, ప్లాంట్ సందర్శన, సమావేశ కార్యక్రమానికి విచ్చేయనున్న నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి హెలికాప్టర్ దిగనున్న హెలిప్యాడ్, ప్రారంభోత్సవ వేదిక, సమావేశ ప్రాంగణం, వీఐపీ రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం బందోబస్తు విధులకు హాజరైన అధికారులు, సిబ్బందికి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించి, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను అత్యంత అప్రమత్తతతో,






సమన్వయంతో నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతిష్ఠాత్మక పారిశ్రామిక సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం కావడంతో భద్రతా పరంగా ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా ప్రతి అధికారి, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. వీఐపీల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ నిర్వహణ, ప్రవేశ–నిష్క్రమణ ద్వారాలు, సమావేశ ప్రాంగణం తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో ఉన్న ప్రతి పోలీసు అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన బందోబస్తు కోసం మొత్తం 450 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. వీరిలో 1 జిల్లా ఎస్పీ, 1 అదనపు ఎస్పీ, 4 డీఎస్పీలు, 17 ఇన్‌స్పెక్టర్లు, 37 ఎస్ఐలు, 86 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 286 కానిస్టేబుళ్లు, 18 హోంగార్డులు పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ జానకి ఆదేశించారు.

## కళాశాలల బంధు విజయవంతం - ఏబీవీపీ

నారాయణపేట ప్రతినిధి జూలై 14 (ప్రజా జ్యోతి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో కళాశాలల బంద్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాలలో ఏబీవీపీ నాయకలు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం సరైన సమయంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయని కారణంగా 11000 కోట్ల బకాయిలు పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రతి యేట 2 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అవుతున్నారని, 4.5 మంది సర్టిఫికెట్స్ తీసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇక్కడి విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తుంగలో తొక్కుతూ పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నదని, మా ప్రభుత్వంలో బకాయిలు చెల్లించడంతో పాటుగా, గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రతి నెల ఫీజులు చెల్లిస్తామని చెప్పిన నేటి ముఖ్యమంత్రి తానే విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఈ విషయం కోర్టు మెట్లు ఎక్కిందనీ అన్నారు.

ప్రైవేట్ కాలేజీలు ప్రభుత్వం కలిసి ఆడుతున్న



నాటకంలో విద్యార్థులు బలి అవుతున్నారని, బడ్జెట్ కాలేజిలు సైతం మూతపడుతున్నాయని, పొట్టకూటి



కోసం లెక్చరర్ గా మారిన నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు. రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ అనేవి విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం వేసే బిక్ష కాదన్నారు. రీయింబర్స్ మెంట్ కోసం అడిగితే విద్యార్థులపై ఉక్కుపాదం మోపుతున్నారని, నిరసన చేస్తే లాఠీచార్జీలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కానీ తెలంగాణ విద్యార్థులకు ఇవి కొత్తేమీ కాదన్నారు. రేవంత్ రెడ్డి మాట తప్పారని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అంకురార్పణ చేస్తామని, అన్ని కళాశాల ప్రాంగణాలు, విశ్వవిద్యాలయాలు మరోసారి ఉద్యమ వేదికలై కాంగ్రెస్ పార్టీకి మరణశాసనం రాస్తాయన్నారు. పేద విద్యార్థులను చదువులకు దూరం s చేస్తూ రాక్షసానందం పొందుతున్న రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మార్చుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కన్వీనర్ నరేష్ నగర కార్యదర్శి సతీష్ ఇంతియా, చరణ్ రెడ్డి, మణికంత, అజయ్, రోహిత్, ఉదయ్, రవి తదితర కార్యకర్తలు పాల్గొని బంద్ విజయవంతం చేశారు.



## పర్వతగిరి ఎంపీపీ ఎస్ పాఠశాలలో తిథి భోజన కార్యక్రమం



**పర్వతగిరి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** స్థానిక ఎంపీపీఎస్ పర్వతగిరి పాఠశాలలో మంగళవారం తిథి భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న కె. సుభాషిని విద్యార్థినీ, విద్యార్థులకు అరటి పండ్లను పంపిణీ చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ, తిథి భోజన కార్యక్రమంలో దాతలు ముందుకు రావడం ద్వారా విద్యార్థుల్లో పంచుకునే తత్వం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. ఉపాధ్యాయురాలు కె. సుభాషిని చేసిన సేవను అభినందిస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ కె. నవీన్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. వెంకటరమణారెడ్డి, ఏఈపీసీ చైర్‌పర్సన్ నీరటి జ్యోతి, ఉపాధ్యాయులు లలితాదేవి, రామస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హుడూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

– గడువులోగా సార్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలీ

– సార్ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్



**ఏటూరునాగారం, జూలై 14 ప్రజా జ్యోతి :** కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ సార్ కార్యక్రమంలో భాగంగా ఏటూరునాగారం మండలంలోని గుండెంగవాయి, గంటలకుంట, చింతలపోడు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఓటరు సర్వే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులు అన్నపూర్ణ, జూనియర్ అసిస్టెంట్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వే విధానాన్ని పరిశీలించి, కార్యక్రమం అమలు తీరుపై అధికారులతో చర్చించారు. అలాగే ప్రజలతో నేరుగా మాట్లాడి వారి వివరాలు, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ప్రస్తుతం ఈ ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన వారు కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకుని తమ వివరాలను నమోదు చేసుకోవాలని గుడ్ల దేవేందర్ సూచించారు. ప్రతి అర్హుడూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గడువులోగా సార్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధికారుల సేవలను అభినందించిన ఆయన, పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపట్టేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ నాయకులు సర్వ అక్షిత్ రంజిత్ .గంపల శివకుమార్. పోలబోయిన గోపాల్. సర్వసాయి. పడిదల హనుమంతు. తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఏటూరునాగారం జూలై 14 ప్రజా జ్యోతి :** మండల కేంద్రానికి చెందిన బాస తిరుపతమ్మ భర్త నాగయ్యనిన్న రాత్రి అనారోగ్య కారణాలతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో మృతిచెందారు. ఆమె పార్థివ దేహాన్ని ఏటూరునాగారానికి తీసుకురావడంలో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ఫోన్ ద్వారా తెలిసిన వెంటనే ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు వెంటనే స్పందించారు.అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి, ఆమె పార్థివ దేహాన్ని స్వగృహానికి చేర్చేలా సహకరించి తమ దాతృత్వాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు వారిని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో బాస నాగయ్య మృతిచెందిన సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున వారి కుటుంబానికి పూర్తి స్థాయిలో సహాయం అందించామని నాయకులు తెలిపారు. అలాగే, భవిష్యత్తులో కూడా ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ మడూగూరు ప్రసాద్, ముక్కెర లాలయ్య, ఈర్సవడ్ల కిరణ్, వల్స తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

– ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ



**బచ్చన్నపేట జూలై 14 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో సచివాలయం వెళ్ల కుండా అడ్డుకున్న పోలీసులు ఎస్ఎఫ్ఐ బచ్చన్న పేట మండల కార్యదర్శి దండుగుల మురళీ కృష్ణను ముందస్తుగా అరెస్టు చేశారు. అనంత రం మాట్లాడుతూ అసలు ఎందుకు ఈ అక్రమ అరెస్టులు? అసలు ఎందుకు ఈ అణచివేత ప్రశ్నించే గొంతు అంటే మీకు అంత భయమా ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం పోరాడటం కూడా నేరమా అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణచివేయాలని అనుకోవడం మీ అహంకారా నికి నిదర్శనం. ఒక్కో అరెస్టు వందలాది కొత్త గొంతులను పుట్టిస్తుంది. ఒక్కో అణచివేత వేలాది అడుగులను ముందుకు నడిపిస్తుంది. మా హక్కుల కోసం మేము పోరా డటం తప్పా? అన్యాయాన్ని ప్రశ్నించడం నేరమా ప్రజాస్వామ్యాన్ని కాపాడమని అడగడం తప్పా ఇతర రాష్ట్రాలు అభివృద్ధి, విద్య, ఉపాధి దిశగా ముందుకు దూసుకెళ్తుంటే... మీరు మాత్రం ఇంకా అక్రమ అరెస్టులు, అణచివేతలతోనే పాలన సాగించాలనుకుంటున్నారా ఇది పాలకులకు సిగ్గుచేటు కాదా గొలుసులు చేతులను మాత్రమే బంధించగలవు ఆలోచనలను కాదు!అరెస్టులు కార్యకర్తలను మాత్రమే ఆపగలవు ఉద్యమాన్ని కాదు ఉద్యమం అనేది ఒక వ్యక్తి కాదు అది ప్రజల సంకల్పం! ఆసంకల్పాన్ని ఏ శక్తీ అడ్డుకోలేదు. అక్రమ అరెస్టులతో మమ్మల్ని భయపెట్టవచ్చుకానీ వంగదీయలేరు. అణచివేయవచ్చు. కానీ ఆపలేరు. ఉద్యమం ఆగదు హక్కులు సాధించే వరకు పోరాటం కొనసాగుతుంది అన్నారు.

## గబ్బెట చంద్రమ్మను ఆసుపత్రిలో పరామర్శించి 3,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జులై 14 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం'గ్రామానికి చెందిన గబ్బేట చంద్రమ్మ అనారోగ్యంతో తొర్రూర్ సుప్రిత హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్న సందర్భంగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, పెందోటా శివ,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లకుండా మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**పర్వతగిరి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేయడానికి వెళ్లాలని నిర్ణయించిన మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అడ్డుకొని అరెస్ట్ చేసినట్లు సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, మాజీ సర్పంచుల పదవీకాలం ముగిసి 31 నెలలు గడిచినా గ్రామాభివృద్ధి పనులకు చేసిన ఖర్చుల బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన అనేక మంది మాజీ సర్పంచులు వడ్డీల భారం తట్టుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఇంటింటికి పంపించి అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు.

ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి మాజీ సర్పంచులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముందస్తు అరెస్టుకు గురైన వారిలో ప్రస్తుత సోమారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, వడ్లకొండ మాజీ సర్పంచ్, మాజీ సర్పంచుల ఫోరం పర్వతగిరి మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

# అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు





**'సర్' ప్రక్రియపై ఆర్డీవో సుమ హెచ్చరిక**

**పర్వతగిరి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సర్' ప్రక్రియను వేగవంతం చేయాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ రెవెన్యూ డివిజనల్ అధికారిణి (ఆర్డీవో) సుమ హెచ్చరించారు. పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అన్నారం షరీఫ్, అన్నారం పెద్ద తండా, కోంకపాక గ్రామాల 'సర్' డేటా డిజిటలైజేషన్ ప్రక్రియను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్‌లతో కలిసి రికార్డులు, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొల గింపులకు సంబంధించిన సర్వే పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సుమ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇతర మండలాలతో పోలిస్తే పర్వతగిరి మండలంలో ఎన్యూమరేషన్ ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పురోగతి మందగించడం సరికాదన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే, ఓటర్ల సం బంధిత ఫారాలను సకాలంలో నింపి సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎన్యూమరేషన్ ఫారాల్లో పేర్లు, ఇతర వివరాలు నమోదు చేసే సమయంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఓటర్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. తహసీల్దార్, ఎంపీడీవోలు ప్రతిరోజూ ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ సిబ్బందిని సమన్వయం చేసి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డిప్యూటీ తహసీల్దార్ హరిత, ఏపీఎం రాజీర్, కార్యదర్శి రఘు, ఉపసర్పంచ్ అనిత, బీఎల్‌వోలు, బీఎల్ఏలు మేడిశెట్టి కరుణాకర్, స్వప్న, అనిత, నర్మద, కందికట్ల అనిల్, బోట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

– చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా ఎస్ఎఫ్ఐ నాయకుల ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్యానికి మచ్చ

– ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవ కుమార్



**రఘునాథపల్లి, జూలై 14( ప్రజాజ్యోతి) :** చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి వెళ్లకుండా తెల్లవారుజామునే ముందస్తుగా ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ మరియు ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి గొడుగు రమేష్ లను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక వైఖరికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రజాస్వామ్య ఉద్యమాలను అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం నిరంతరం కొనసాగుతుంది. ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలను వీడి, విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి" అని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ మరింత బలంగా ఉద్యమిస్తుందని, ఎలాంటి బెదిరింపులు, అక్రమ అరెస్టులకు భయపడబోమని తెలిపారు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేసి విద్యార్థుల పక్షాన ఉండాలని వారు అన్నారు అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి బకాయాల సాకుతో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేస్తూ సర్టిఫికెట్ లు ఇవ్వకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున చేస్తామని హెచ్చరించారు.

## ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి

ఏటూరునాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న సార్ కార్యక్రమాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూరునాగారం, జూలై 14 ప్రజా జ్యోతి :** మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు ఏటూరునాగారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సార్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజలకు అందుతున్న సేవలు, దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏటూరునాగారం టౌన్ అధ్యక్షులు కే. రంజిత్ మాట్లాడుతూ, ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సరిచేసుకుని, అవసరమైన ఫారాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే దరఖాస్తులు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి అవసరమైన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు గికురు భాగ్య.రాధిక చిక్కుల మానస.నాయకులు గంపల శివకుమార్.వావిలాల నర్సింహారావు, పడిదల హన్మంత్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రజలకు సహకారం అందిస్తూ సార్ కార్యక్రమం నిర్వహణను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులు ధనలక్ష్మి భాను. నరేష్. ముంజ లలిత. భవాని. తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా ఎస్పీని కలిసిన ములుగు నూతన ఎస్సై

– ములుగులో ఉత్తమ పోలీసింగ్ అందించాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ

– ప్రజా భద్రతకు అంకిత భావంతో పనిచేస్తానన్న ఎస్సై వెంకటేష్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** నూతనంగా ములుగు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా నియమితులైన ఎస్సై వెంకటేష్ ములుగు జిల్లా ఎస్పి కేకాన్ సుధీర్ రామ్‌నాథ్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ములుగులో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పాటు నేరస్తులతో కఠిన వైఖరి ప్రదర్శించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఉత్తమ పోలీసింగ్ అమలు కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తనపై ఉంచిన నమ్మకానికి ఉన్నత అధికారులకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

ఐటిడిఏ ఎదుట సీపీఎం ధర్నా




**ఏటూరునాగారం, జూలై 14 ప్రజా జ్యోతి :** పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనులకు వెంటనే భూ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు దావుద్ మాట్లాడుతూ, దశాబ్దాలుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో భూ హక్కులు కల్పించకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబానికి పోడు భూములపై శాశ్వత హక్కులు కల్పించాలని కోరారు.

ఆందోళన అనంతరం ఐటిడిఏ కార్యాలయంలోని ఎస్‌డీసీ కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో పోడు భూముల సమస్యను అత్యవసరంగా పరిష్కరించి, అర్హులందరికీ పట్టాలు జారీ చేయాలని, గిరిజనులపై నమోదైన భూ సంబంధిత కేసులను ఉపసంహరించుకోవాలని, గిరిజనుల జీవన హక్కులను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, గిరిజన రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

సమస్య పరిష్కారం వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి గిరిజన సంఘం నాయకులు తొలం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడీఏ డీడీగా బాధ్యతలు స్వీకరించిన డి.జనార్ధన్



**ఏటూరునాగారం, జూలై 14 ప్రజా జ్యోతి :** తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖలో జరిగిన తాజా పరిపాలనా మార్పుల నేపథ్యంలో ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థలో డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్)గా డి.జనార్ధన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారిగా పనిచేస్తున్న పిరంగికి పదోన్నతి లభించి, ఏటూరునాగారం ఐటిడీఏలో ఖాళీగా ఉన్న డీడీ (టిడబ్ల్యూ) పోస్టుకు నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో గతంలో ఓడీ (డిప్యూటేషన్) ప్రాతిపదికన డీడీ (టిడబ్ల్యూ)గా పనిచేస్తున్న మంచిర్యాల జిల్లా ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారి డి.జనార్ధన్ నియామక ఉత్తర్వులు రద్దు చేయబడ్డాయి. అనంతరం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, హైదరాబాద్ జారీ చేసిన తాజా ఆదేశాల మేరకు డి.జనార్ధన్ ఏటూరునాగారం ఐటిడీఏలో డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్)గా విధుల్లో చేరుతూ, తన జాయినింగ్ రిపోర్టును ఐటిడీఏ ప్రాజెక్టు అధికారికు సమర్పించారు. గిరిజన సంక్షేమ శాఖలో పరిపాలనా బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేయడంలో ఈ నియామకం దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి

ఏటూరు నాగారం మండల పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల నమోదు అధికారి ఆర్డీవో కృష్ణవేణి

**ఏటూరు నాగారం జూలై 14 ప్రజాజ్యోతి :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ములుగు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కృష్ణవేణి మంగళవారం ఏటూరు నాగారం మండలంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ, ఏపీఎం, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణతో పాటు వాటి డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించి, నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎలక్షన్ డిటీ నితీష్, డిటి రాహుల్ వర్మ, బిఎల్‌వోలు సంబధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

నాగారం జూలై 14 ప్రజా జ్యోతి: నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో సోమవారం సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన చెట్టు మొక్కను



నాటారు.అనంతరం మొక్కకు నీరు పోసి దాని సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచాలని అన్నారు. పచ్చదనం పెరిగితే స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.గ్రామాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట బిక్షం, నరసింహారెడ్డి, బత్తుల కరుణాకర్, సత్తయ్య, శ్రీను, గ్రామ కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాములు దగ్ధం



గరిడేపల్లి,జూలై 14(ప్రజా జ్యోతి): విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డి వాములు దగ్ధమైన సంఘటన మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల గారకుంట తండ లో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుగులోతు వెంకట్రాం నాయక్, జేత్రాం నాయక్‌లకు చెందిన గడ్డివాము లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. మోటార్ పైపులు,స్టార్టర్ తదితర సామగ్రి పూర్తిగా కాలిపోయాయి.దీంతో సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.పశువుల మేత కోసం నిల్వ ఉంచిన గడ్డి అగ్నికి ఆహుతి కావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నష్టాన్ని పరిశీలించి బాధితులకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

# రామన్నపేట మండలంలో ఎన్యుమరేషన్ ఫారాల సమర్పణ

రామన్నపేట జూలై 14 (ప్రజా జ్యోతి): రామన్నపేట మండలంలోని హరిజనవాడ కాలనీలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో కాలనీవాసులు ఎన్నికల ఎన్యుమరేషన్



ఫారాలను నింపి ఎన్నికల శాఖ సీనియర్ అసిస్టెంట్ రమావత్ వినీతాబాయి, బూత్ లెవల్ ఆఫీసర్ (బి, ఎల్, ఓ) మేడి లలితలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డు సాలయ్య, సురేందర్ రావు, గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ నకిరేకంటి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ప్రమాదాల నివారణ - ఎస్సై పరమేష్

చింతలపాలెం, జూలై 14 (ప్రజా జ్యోతి) : అవగాహనతోనే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమని ఎస్సై పరమేష్ అన్నారు. చింతలపాలెం మండల పరిధిలోని గుడి మల్కాపురం గ్రామంలో చింతలపాలెం పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులు, గ్రామస్థులకు ట్రాఫిక్ నిబంధన




లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై పరమేష్ మాట్లాడుతూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రాణాపాయానికి దారితీస్తుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని హెచ్చరించారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ నేతకు జన్మదిన జేజేలు

## ఘనంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి, జూలై 14,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్



జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు రేగటి రవి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు భారీ కేక్ ను అందజేయగా పార్టీ శ్రేణులు చేయి చేయి కలిపి కలిసికట్టుగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ



సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఎమ్మెల్యే మందుల సామెల్ నాయకత్వంలో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే మందుల సామెల్ ఆయురారోగ్యాలతో, మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని కార్యకర్తలు ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, గ్రంథాలయ చైర్మన్ గంగరాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బికోజి, ఉపాధ్యక్షుడు కలకోట్ల మల్లేష్,పార్టీ జిల్లా నాయకులు పోలేపాక రామచంద్రు, దాసరి శ్రీను, పొన్నాల సృజన్, చింతకుంట్ల బాబు, మిట్ట గడుపుల అనూక్,రుద్ర రామచంద్రు,మాచర్ల అనిల్, కాసర్ల గణేష్,నల్లు రామచంద్రారెడ్డి, రేగటి వెంకటేష్, సతీష్ యాదవ్ వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "ఇది నా పుట్టినరోజు కాదు... పేదోడి పుట్టినరోజు"

## ఎమ్మెల్యే మందుల సామెల్ భావోద్వేగ వ్యాఖ్యలు

తుంగతుర్తి, జూలై 14,(ప్రజా జ్యోతి): తన జన్మదిన వేడుకల సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చేసిన "ఇది నా పుట్టినరోజు కాదు... పేదోడి పుట్టినరోజు" అనే వ్యాఖ్యలు అందరినీ ఆకట్టుకున్నాయి. మంగళవారం జాజిరెడ్డిగూడెం (అర్వపల్లి)



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపెల్లి మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరై భారీ కేకును కట్ చేసి మాట్లాడారు. తన పుట్టినరోజు వేడుకలను వ్యక్తిగత వేడుకగా కాకుండా పేద ప్రజల ఆనందోత్సవంగా భావిస్తున్నట్లు తెలిపారు.
ప్రజల ప్రేమా భిమానాలే తనకు అతిపెద్ద బహుమతిగా పేర్కొన్న ఆయన, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి వచ్చానని అన్నారు. ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని, పేదల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలకు గిద్దె



గళం ప్రజా కళాకారుడు గిద్దె రామ నరసయ్య హాజరై తన ఆటపాటలతో ఉర్రతలుగించాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి వేల్పుల రమేష్, విక్రం రెడ్డి, తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్ తాటిపాముల జలంధర్, భైరవైన సైదులు, మాజీ జెడ్పిటిసి అవిలయ్య, అర్వపల్లి గ్రామ సర్పంచ్ చిలంచెర్ల విద్యాసాగర్ మహారాజు, మనోహర్, శ్రీధర్ నాయకులతో వివిధ మండలాల సింగిల్ విండో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్లు, తొమ్మిది మండలాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలగూడెం చేనేత సహకార సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం

రామన్నపేట జూలై ( ప్రజా జ్యోతి): రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం గ్రామ చేనేత సహకార సంఘం కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో






గురువారం సంఘం కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు రవ్వ నరసింహ, ఉపాధ్యక్షులు సబ్బం రమేష్, కార్యదర్శి మిర్యాల నరేష్, డైరెక్టర్స్ రవ్వ అశోక్ కుమార్, తౌటం పాండు, మిరియాల సత్తయ్య, సబ్బం నరేందర్, తౌటం పార్వతమ్మ, దొంత లావణ్య లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత వృత్తిదారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలి : ఎంఈవో పానుగోతు ఛత్రు నాయక్

## గడ్డిపల్లి ఎస్సీసీడీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ

గరిడేపల్లి,జూలై 14 (ప్రజా జ్యోతి): గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి ఎస్సీసీడీ (ఎస్సీ) బాలుర హాస్టల్‌ను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) పానుగోతు ఛత్రు నాయక్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో మొత్తం 160 మంది విద్యార్థులకు గాను 111 మంది హాజరైనట్లు పరిశీలించారు.అనం



తరం హాస్టల్‌లోని వంటగది,స్టోర్‌రూమ్, రికార్డులు,తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు,స్నానాల గదులను పరిశీలించి వాటి నిర్వహణపై ఆరా తీశారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని,పరి శుభ్రత,క్రమశిక్షణ,చదువుపై పలు సూచనలు చేశారు.అలాగే విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.హాస్టల్‌లో ప్రస్తుతం విద్యార్థులకు సరిపడా వసతి సౌకర్యం లేదని,నిర్మాణంలో ఉన్న రెండు గదులు ఇంకా పూర్తికాలేదని గుర్తించిన ఎంఈవో,సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు.విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# దళితుల హక్కుల కోసం దేశవ్యాప్త ఉద్యమం

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నార్కట్ పల్లి, జూలై 14 ( ప్రజా జ్యోతి : అసమానతలు , అంటరానితనం లేని సమసమాజం కోసం పోరాటాలు ఉదృతం చేస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య తెలిపారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో దళిత వాడల్లోఉన్నా సమస్యలపై సర్వే నిర్వహించడం



జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో మూడు వందల దళిత కుటుంబాలు ఉండగా అందులో ఇండ్లు లేని పేదలు 70 మంది అర్హులుగా ఉంటే కేవలం 9 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చారని తెలియజేశారు. 114 సర్వే నెంబర్లో గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 60 ఎకరాలు ప్రభుత్వ భూమిని 60 కుటుంబాలకు కేటాయించి పట్టాలు ఇవ్వగా ప్రభుత్వం తిరిగి ఆ భూమిని గుంజుకుందని తిరిగి ఆ భూమిని దళితులకు యధావిధిగా పట్టాలు ఇచ్చి కబ్జా కొనసాగించాలని కోరారు. గ్రామంలో 30 కుటుంబాలు సెంటు భూమి లేకుండా ఉన్నారని 282.283 సర్వే నెంబర్లలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పేరుతో డబల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితుల స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి ఇవ్వాలని అలాగే దళిత కాలనీలో కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. యువకులు ఉద్యోగాలు లేక సెక్యూరిటీ గార్డులుగా, కూలి పనులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలను రూపు కల్పన చేయడం కోసం దళిత సమస్యలపై సర్వేలు నిర్వహిస్తున్నామని ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంలో దళితులకు కల్పించిన హక్కులను కాలరాస్తుందని అందులో భాగమే దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్లు ఎత్తివేయాలనే కుట్ర చేసిందని విమర్శించారు. దేశంలో ఉన్న బడా కార్పొరేట్లు ఆర్ఎస్ఎస్ కొమ్మక్కై దేశ సంపదన దోచుకుంటున్నారని కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశం బందీ అయ్యిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు దండు శ్రీను,మాధగోని శంకరయ్య,గంధం లింగయ్య,దండు ఈదమ్మ,మేడి లక్ష్మమ్మ,గంధం కృష్ణ,బందెల అండాలు, కోళ్ల లింగమ్మ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినాన విద్యార్థులకు సేవా కానుకలు అందించిన ప్రధానోపాధ్యాయులు

## 80 స్టీల్ ప్లేట్లు, మిఠాయిల పంపిణీ.. త్వరలో స్పోర్ట్స్ డ్రెస్సులు, పాఠశాలకు బీరువా, మైక్ సెట్ అందజేత

నాగారం జూలై 14 ప్రజా జ్యోతి: నాగారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పసునూరులో ఎఫ్ఏసీ ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఎర్ర హరికిషన్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ 80 స్టీల్ ప్లేట్లు మరియు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థులందరూ ప్రతిరోజూ పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చక్కగా చదివితే భవిష్యత్తులో వ్యక్తిగతంగా, అలాగే దాతల సహకారంతో మరిన్ని కానుకలు, ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని



తెలిపారు.ఇంకా రెండు రోజులలో విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్సులను దాతల సహకారంతో అందించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పాఠశాల అవసరాల కోసం పెద్ద బీరువా మరియు మైక్ సెట్ కూడా దాతల సహకారంతో అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కె. సైదులు, ఎనగందుల శివకుమార్, బత్తుల కళమ్మ, గడిపల్లి రాజు, కనకం వెంకన్న, కొరదల రాములు, జక్కి శ్రీదేవి తదితరులు పాల్గొని ఎర్ర హరికిషన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు కూడా ఆయన సేవా కార్యక్రమాలను అభినందించారు

# నస్తీపూర్‌లో విశ్వకర్మ సంఘం సమావేశం

● సంఘటిత శక్తితోనే హక్కుల పరిరక్షణ



హత్నూర 14జులై (ప్రజాజ్యోతి) మండలంలోని దౌల్తాబాద్ పరిసర గ్రామాల విశ్వకర్మ కులస్థులు మంగళవారం రోజున శ్రీరామ కాలనీ నస్తీపూర్ శ్రీ రామాలయం లో నెలవారీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓం శ్రీ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్ల శేఖర్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ కులస్థులు సంఘటితంగా ఉంటేనే సమాజం లో మన హక్కుల పరిరక్షణ ఉ ఒంటుందన్నారు.ముఖ్యంగా మనకు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించడానికి విశ్వకర్మ సంఘానికి భవనం కావాలని అన్నారు. దౌల్తాబాద్, కాసాల పరిసర ప్రాంతాల్లో స్థలం కేటాయించాలని సర్పంచ్ లకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ ప్రాంత ప్రజల భక్తుల కోసం శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణం కావాలన్నారు. విశ్వకర్మ సంఘం సభ్యులు ప్రతి నెలా అమావాస్య రోజున జరిగే సమావేశంలో అందరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓం శ్రీ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వడ్ల శేఖర్‌చారి,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చారి,ఉపాధ్యక్షులు కరుణాకర్ చారి,కోశాధికారి మల్లేశం చారి,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్ మాసంపల్లి వద్ద 300 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం: ఎస్ఐ రవి గౌడ్



కల్హేర్, జూలై 14:. ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా లోని కల్హే ర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని మాసనపల్లి గ్రామ విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న సుమారు 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎంహెచ్ 24 ఏటీ 7729 నంబర్ గల లారీని మాసంపల్లి 161 జాతీయ రహదారిపై రామ్‌దేవ్ ధాబా సమీపంలో కల్హేర్ ఎస్ఐ రవి గౌడ్ ఆధ్వర్యంలో తనిఖీ చేసి పట్టుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న బియ్యం లారీని నారాయణఖేడ్ డీటీ సివిల్ సప్లై అధికారి సాజిద్దీన్కు అప్పగించారు. వారి పంచనామా ఆధారంగా సంబంధిత కేసు నమోదు చేసినట్లు కల్హే ర్ పోలీస్ స్టేషన్.ఎస్ ఐ రవిగౌడ్.తెలిపారు. ఈ ఘటనపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

## సీడీఎంఏని కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

● కోహీర్, జహీరాబాద్ మున్సిపాలిటీల సమస్యలపై వినతి



జహీరాబాద్, జూలై 14( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల అభివృద్ధి, సిబ్బంది కొరతను అధిగ మించేందుకు స్థానిక ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం తో ఎమ్మెల్యే మాణిక్ రావు హైదరాబాద్‌లోని సీడీఎంఏ (జణహీరా)ని కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలను సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు. కోహీర్ మున్సిపాలిటీలో సిబ్బంది కొరత గురించి కోహీర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సరిపడా సిబ్బంది లేరని, సిబ్బంది కొరత వల్ల పరిపాలన, పారిశుధ్య పనులకు ఆటంకం కలుగుతోందని వివరించారు. తక్షణమే మున్సిపాలిటీకి అవసరమైన పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని కోరారు. జహీరాబాద్ విలీన గ్రామాల అభివృద్ధి గురించి జహీరాబాద్ మున్సిపాలిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదలైన టియు ఎఫ్ ఐడిసి నిధుల మంజూరు చేయాలని, విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి, ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై సీడీఎంఏ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.

## సీడీఎంఏని కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

● కోహీర్, జహీరాబాద్ మున్సిపాలిటీల సమస్యలపై వినతి

జహీరాబాద్, జూలై 14( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల అభివృద్ధి, సిబ్బంది కొరతను అధిగ మించేందుకు స్థానిక ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం తో ఎమ్మెల్యే మాణిక్ రావు హైదరాబాద్‌లోని సీడీఎంఏ (జణహీరా)ని కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలను సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు. కోహీర్ మున్సిపాలిటీలో సిబ్బంది కొరత గురించి కోహీర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సరిపడా సిబ్బంది లేరని, సిబ్బంది కొరత వల్ల పరిపాలన, పారిశుధ్య పనులకు ఆటంకం కలుగుతోందని వివరించారు. తక్షణమే మున్సిపాలిటీకి అవసరమైన పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని కోరారు. జహీరాబాద్ విలీన గ్రామాల అభివృద్ధి గురించి జహీరాబాద్ మున్సిపాలిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదలైన టియు ఎఫ్ ఐడిసి నిధుల మంజూరు చేయాలని, విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి, ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై సీడీఎంఏ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.



## సీడీఎంఏని కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

● కోహీర్, జహీరాబాద్ మున్సిపాలిటీల సమస్యలపై వినతి

జహీరాబాద్, జూలై 14( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ పరిధిలోని మున్సిపాలిటీల అభివృద్ధి, సిబ్బంది కొరతను అధిగ మించేందుకు స్థానిక ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు చొరవ తీసుకున్నారు. ఈ మేరకు మాజి డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజి మున్సిపల్ చైర్మన్ తంజింతో ఎమ్మెల్యే మాణిక్ రావు హైదరాబాద్‌లోని సీడీఎంఏ (జణహీరా)ని కలిసి ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రధానంగా రెండు ముఖ్యమైన అంశాలను సీడీఎంఏ దృష్టికి తీసుకెళ్లారు. కోహీర్ మున్సి పాలిటీలో సిబ్బంది కొరత గురించి కోహీర్ మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి సరిపడా సిబ్బంది లేరని, సిబ్బంది కొరత వల్ల పరిపాలన, పారిశుధ్య పనులకు ఆటంకం కలుగు తోందని వివరించారు. తక్షణమే మున్సిపాలిటీకి అవసరమైన పూర్తిస్థాయి సిబ్బందిని కేటాయించాలని కోరారు. జహీరాబాద్ విలీన గ్రామాల అభివృద్ధి గురించి జహీరాబాద్ మున్సిపాలిటీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదలైన టియు ఎఫ్ ఐడిసి నిధుల మంజూరు చేయాలని, విలీనమైన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగు దలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి, ఆయా గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వినతిపై సీడీఎంఏ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.



# దౌల్తాబాద్‌లో ఘనంగా ఎంఆర్పీఎస్ ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ

● సమాజ హక్కుల సాధనలో ఎంఆర్పీఎస్ పోరాటం చిరస్మరణీయం ● మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి













దౌల్తాబాద్ 14జులై (ప్రజాజ్యోతి) హత్నూర మండల్ దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం నాడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ నాయకులు డీజే రవి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ దేవులపల్లి మహేష్ మాదిగ ఎంఆర్పీఎస్ ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు జెండాకు ఘనంగా వందనం చేసి ఎంఆర్పీఎస్ ఆశయాలను మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ మాట్లాడుతూ, ఎంఆర్పీఎస్ కేవలం ఒక ఉద్యమ సంస్థ మాత్రమే కాదని, అణగారిన మాదిగ సమాజ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సామాజిక విప్లవ శక్తి అని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఈ ఉద్యమం వేలాది మంది కార్యకర్తల త్యాగాలు, ప్రజల విశ్వాసం, నాయకత్వ నిబద్ధతతో ముందుకు సాగుతోందని తెలిపారు.మాదిగ సమాజం దశాబ్దాలుగా ఎదుర్కొన్న సామాజిక, విద్యా, ఆర్థిక అసమానతలను దేశవ్యాప్తంగా చర్చకు తీసుకువచ్చిన ఘనత ఎంఆర్పీఎస్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణ అనేది ఎవరిపైనా వ్యతిరేక పోరాటం కాదని, రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలు ప్రతి ఉ పవర్గానికీ న్యాయంగా అందాలనే లక్ష్యంతో సాగుతున్న న్యాయమైన ఉద్యమమని వివరించారు.ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గురించి ప్రస్తావిస్తూ,వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ భవిష్యత్తు కోసం తన జీవితాన్నే ఉద్యమానికి అంకితం చేసిన నాయకుడిగా ఆయన చరిత్రలో మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# ఆడిట్ అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ

● రికార్డు నిర్వహణపై అవగాహన ● ఆల్మాయిపేట్ గ్రామపంచాయతీలో ప్రత్యక్ష పరిశీలన







అందోలు, (ప్రజాజ్యోతి): ఇటీవల గ్రూప్-1 ద్వారా ఆడిట్ శాఖలో నియామకమైన నూతన అధికారులకు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పరిపాలన, రికార్డు నిర్వహణ విధానాలపై అవగాహన కల్పించేందుకు అందోలు మండలంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కిషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సిద్ధాంతపరమైన శిక్షణతో పాటు ప్రత్యక్ష పరిశీలనకు ప్రాధాన్యతనిచ్చింది. శిక్షణలో భాగంగా ముందుగా అందోలు మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ రికార్డుల నిర్వహణ, ఫైళ్ల భద్రత, కార్యాలయ రిజిస్టర్ల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించిన రికార్డుల నిర్వహణ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆడిట్ నిర్వహణలో రికార్డుల ప్రాముఖ్యత, నిబంధనల ప్రకారం వాటి నిర్వహణ, బాధ్యతాయుత పరిపాలన వంటి అంశాలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) రాజేష్, మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) రవీందర్ రెడ్డి, సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది రికార్డు నిర్వహణలో అనుసరించే విధివిధానాలను నూతన అధికారులకు వివరించారు.అనంతరం అధికారులు ఆల్మాయిపేట్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, నగదు పుస్తకాలు, ఆస్తుల నమోదులు, అభివృద్ధి పనులకు సంబంధించిన దస్త్రాలు, తీర్మాన రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు.ఈ సందర్భంగా ఆల్మాయిపేట్ సర్పంచ్ బేగరి ప్రసాద్ గ్రామపంచాయతీ పరిపాలనా విధానాలను వివరించగా, గ్రామ కార్యదర్శి నిస్సార్ అహ్మద్ రికార్డుల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను వివరించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీ కిషన్ మాట్లాడుతూ, ఆడిట్ అధికారులు క్షేత్రస్థాయి పరిపాలనా వ్యవస్థపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటేనే సమర్థవంతమైన ఆడిట్ నిర్వహించగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ కిషన్, ఎంపీడీఓ రాజేష్, ఎంపీవో రవీందర్ రెడ్డి, ఆల్మాయిపేట్ సర్పంచ్ బేగరి ప్రసాద్, గ్రామ కార్యదర్శి నిస్సార్ అహ్మద్, సూపరింటెండెంట్, మండల కార్యాలయ సిబ్బంది, గ్రూప్-1 ద్వారా ఎంపికైన ఆడిట్ శాఖ శిక్షణ అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నూతన ఆడిట్ అధికారులకు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీల్లో అమలవుతున్న రికార్డు నిర్వహణ వ్యవస్థపై ప్రత్యక్ష అనుభవం లభించడంతో పాటు, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన ఆడిట్ నిర్వహణకు అవసరమైన క్షేత్రస్థాయి అవగాహన పెంపొందిందని అధికారులు తెలిపారు.

## ఆకర్షణీయ పెట్టుబడి ఆఫర్లతో జాగ్రత్త: కంగ్రి సీఐ వెంకట్ రెడ్డి



కల్హే ర్, జూలై 14. (ప్రజా జ్యోతి): అధిక లాభాలు వస్తాయని ఆశ చూపిస్తూ పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తున్నారని కంగ్రి సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతులు లేని సంస్థలు, ఆన్‌లైన్ పెట్టుబడి పథకాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక రాబడులు వస్తాయని చెప్పే ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనేది తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. అలాగే బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్, పాస్‌వర్డ్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని, అలాగే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ వెంకట్ రెడ్డి కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇటువంటి సైబర్ నేరాలను అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

● జోగిపేట 10వ వార్డులో ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ



అందోల్, (ప్రజాజ్యోతి): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేసి ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని జోగిపేట మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ పిలుపునిచ్చారు. మంగళవారం 10వ వార్డులో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్, బీఎల్ఓ, బీఎల్ఏల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ సభ్యుడు, చేనేత సొసైటీ డైరెక్టర్ చిట్యాల మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్లోళ్ల ప్రవీణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాలనీవాసుల నుంచి ఎన్యూమరేషన్ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఇప్పటివరకు పత్రాలు సమర్పించని అర్హులైన ఓటర్లు తమ పరిధిలోని బీఎల్ఓ లేదా స్థానిక కౌన్సిలర్‌ను సంప్రదించి అవసరమైన పత్రాలను త్వరితగతిన అందజేయాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఒకే వ్యక్తికి 38 చోట్ల ఓటు హక్కు శోచనీయం

● హత్నూర తహసిల్దార్ షేక్ ఫర్వీణ బేగం



హత్నూర 14 జూలై (ప్రజాజ్యోతి) మండల కేంద్రమైన హత్నూర లో చర్చనీ అంశంగా మారిన హత్నూర గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి 38 చోట్ల ఓటు హక్కు ఉంది అని వైరల్ అయిన సమాచారాన్ని హత్నూర గ్రామ మైనార్టీ యూత్ అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు ఖదీర్, యువకులు వార్డ్ సభ్యులు,అబ్దుల్లా, షకీరా ఆసిఫ్ మరియు , యువ నాయకులు ఖదీర్ , చౌవోష్ ,అజ్జు,అఫ్రిది, పాషా, దానికి విచారణ చేయాలని హత్నూర ఎమ్మార్వో పర్వీన్ షేక్ గారిని కోరడం జరిగింది, దానికి తహసీల్దార్ గారికి విచారణ చేసి సూపర్వైజర్ ని పిలిచి ఆ వ్యక్తికి ఎన్ని ఓట్లు ఉన్నాయి విచారణకు ఆదేశిస్తే దీం0 సూపర్వైజర్ ద్వారా అతనికి ఎక్కడ కూడా 38 చోట ఓట్లు లేవు అని విచారణ లో తెలియడం జరిగింది ఎమ్మార్వో గారు సమగ్ర విచారణ చేసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ ఇది పూర్తిగా అతనికి 38 చోట్ల ఓటు హక్కు లేదు అని అతనికి ఒకటే చోట ఓటు హక్కు ఉందని అది అవాస్తవమని, లేనిపోని వార్తలు సృష్టించొద్దని పూర్తిగా విచారణ చేసిన తర్వాతే మీడియాకు తెలపాలని చెప్పడం జరిగింది.

## ఉద్యమకారులను గుర్తించాలి

● వినతిపత్రం సమర్పించుట



హత్నూర 14 జులై (ప్రజాజ్యోతి) మండల ఉద్యమకారుల సమితి తరఫున ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కోదండరాంకు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉద్యమకారుల కమిటీ అధ్యక్షులు చిన్న నర్సింలు అధ్యక్షులు బట్టు మారుతి రాజు ప్రధాన కార్యదర్శి పొట్లచెరువు నరేందర్ భోగయ్య సార్ రాజీవ్ గాంధీ బండగల నరసింహులు ఎరుపుల రాజు శ్రావణ్ కుమార్ గౌడ్ నజీర్ గౌస్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు

☆ జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్ధిపేట రూరల్, జులై 14 ,(ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం, సురక్షిత వసతి, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పప్పు నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థినులకు అందించే ప్రతి వంటకం నాణ్యతతో, రుచికరంగా ఉండాలని సూచించారు. ఆహార సరుకుల వినియోగాన్ని హాజరు ఆధారంగా వెంటనే స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. విద్యాలయంలో బాత్రూమ్ మరమ్మతులు, గ్యాస్ కొరత, విద్యుత్ సమస్య, కోతుల ఇబ్బందిపై అధికారులు వివరించగా, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. తల్లిదండ్రులకు దూరంగా హాస్టల్‌లో ఉంటున్న బాలికలకు చదువు, భోజనం, వసతి విషయంలో ఎలాంటి లోటు లేకుండా బాధ్యతగా వ్యవహరించాలని స్పెషల్ అధికారులు, ఉపాధ్యాయులకు కలెక్టర్ తెలిపారు.

# పీహెచ్‌సీల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

☆ జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట రూరల్, జులై 14 ,(ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఓపీ నిర్వహణ, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యతపై ఆరా తీశారు. సమయపాలనతో పాటు రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన ఓ వృద్ధుడితో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్స పొందాలని, అవసరమైతే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా ఖర్చు చేయవద్దని, ప్రభుత్వం కల్పించిన వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని మెడికల్ అధికారులను ఆదేశించిన కలెక్టర్, పీహెచ్‌సీ పరిసరాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి పిచ్చి మొక్కలను తొలగించాలని మండల స్పెషల్ అధికారికి సూచించారు.

# సిద్దిపేటలో కళాశాలల బంద్ విజయవంతం

**సిద్ధిపేట, జులై 14 ,(ప్రజాజ్యోతి):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సిద్దిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులు తరగతులను బహిష్కరించి కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సావుల ఆదిత్య మాట్లాడుతూ, రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లెల ఫణీందర్, నగర కార్యదర్శి తప్పెట తరుణ్, నగర ఉపాధ్యక్షుడు లోకేష్, సంయుక్త కార్యదర్శి ఆకాంక్ష్, జోనల్ ఇన్‌చార్జ్ శ్రావణ్, ఎస్‌ఎఫ్ఎస్ కన్వీనర్ శ్రీకాంత్, కళాశాల అధ్యక్షుడు అశ్వల్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## కేసీఆర్ నగర్ ప్రభుత్వ
# పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలి



**సిద్ధిపేట, జులై 14 ,(ప్రజాజ్యోతి):** కేసీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ, ఐద్వా జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు పాఠశాల నుంచి ఎంఈవో కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు అనుమతి నిరాకరించడంతో విద్యార్థులతో కలిసి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్, జిల్లా కార్యదర్శి ఆముదాల రంజిత్ రెడ్డి, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి జాలిగాపూర్ శిరీష మాట్లాడుతూ, కేసీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు ఇప్పటికీ సొంత భవనం లేక డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో తరగతులు నిర్వహిస్తున్నారని విమర్శించారు. ఒకే తరగతి విద్యార్థులను రెండు గదుల్లో కూర్చోబెట్టి బోధిస్తున్నారని, విద్యుత్ అంతరాయం, మధ్యాహ్న భోజనానికి సరైన స్థలం లేకపోవడం వంటి సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ హైమావతి వెంటనే పాఠశాలను సందర్శించి సమస్యలను పరిశీలించి శాశ్వత భవనం నిర్మాణానికి చర్యలు ప్రారంభించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు రాజమణి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి భరత్ కుమార్, కోనేరు ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు ప్రణయ్, దినేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## రసమయి వ్యాఖ్యలను
# ఖండించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు

**సిద్ధిపేట, జులై 14 ,(ప్రజాజ్యోతి):** బెజ్జంకి మండలంలోని ఇథానాల్ ఫ్యాక్టరీ అంశంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ తప్పెట శంకర్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ఇథానాల్ ఫ్యాక్టరీకి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అనుమతులు లభించాయని, ఇప్పుడు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. రసమయి బాలకిషన్ ఆధారరహిత ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయవద్దని సూచించారు. మరోసారి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కొమ్ము విజయ్, జిల్లా వైస్ చైర్మన్లు కాటం కిషన్, కొత్తూరి నరహరి, బండమీది తిరుపతి, బయ్యారం యాదగిరి, బుర్క ప్రసాద్, కొమ్ము యాదగిరి, మచ్చ సామెల్, సాయి, ఎర్ర కృష్ణ, పుట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కుటుంబ నియంత్రణ
# సేవలను సద్వినియోగం చేసుకోవాలి

☆ డీఎంహెచ్‌వో ధనరాజ్







**సిద్ధిపేట రూరల్, జులై 14 ,(ప్రజాజ్యోతి):** ప్రణాళికాబద్ధమైన గర్భధారణల ద్వారా తల్లి--శిశు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. సి. హెచ్. ధనరాజ్ పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మంగళవారం సిద్దిపేట ఐడీఓసీలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలకు సరైన విరామంతో జన్మనివ్వడం వల్ల తల్లి, శిశువు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మాతృ, శిశు మరణాల ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. జనాభా నియంత్రణ కంటే జనాభా స్థిరీకరణ, కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపు అవసరమన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. మీనా కుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణకు సంబంధించిన తాత్కాలిక, శాశ్వత సేవలు, గర్భనిరోధక సాధనాలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు సమీప ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ పద్ధతులను స్వీకరించిన అర్హులైన దంపతులను డీఎంహెచ్‌వో డా. ధనరాజ్ జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యశాఖ అధికారులు, వైద్యులు, సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## హై పవర్ కమిటీ సమావేశం
# నిర్వహించి ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టాలి

☆ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్



**మిరుదొడ్డి, జూలై 14, (ప్రజాజ్యోతి):** ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షతన సంవత్సరానికి రెండుసార్లు నిర్వహించాల్సిన హై పవర్ కమిటీ సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జాతీయ కార్యదర్శి శంకర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నాయకత్వంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు సమగ్ర సమీక్ష నిర్వహించి అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, దాడుల బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం, నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడుతున్న నిందితులకు 41 సీఆర్పీసీ కింద స్టేషన్ బెయిల్ ఇవ్వకుండా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కూడా ముఖ్యమంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి

☆ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు



**తొగుట, జులై 14 (ప్రజాజ్యోతి):** తొగుట మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ ఓటు నమోదు చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు సూచించారు. తొగుట మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది రాజు మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలని, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలను ఒకసారి తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. పేర్లు లేకపోయినా, తప్పులు ఉన్నా లేదా మార్పులు అవసరమైనా తక్షణమే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, జిపిఓ వెంకటేశం, గ్రామ పార్టీ అధ్యక్షులు బండారు రమేష్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బేజ్జనమైన ప్రవీణ్, నాయకులు కొయ్యడ స్వామి చరణ్, పోతరాజు రవీందర్, వడ్డే నర్సింలు, గంగోళ్ళ ప్రశాంత్, బిఎల్ఓ లు జ్యోతి, వీణ, స్వప్న, కారోబారి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యం

☆ సర్పంచ్ అంకిత నరేష్



**మిరుదొడ్డి, జూలై 14, (ప్రజాజ్యోతి) :** గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చెప్యాల సర్పంచ్ కమటం అంకిత నరేష్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చూడాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఇంటి పరిసరాలలో వర్షపు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సర్పంచ్ అంకిత నరేష్ గ్రామస్తులకు సూచించారు. ప్రజలందరి సహకారంతోనే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పలువురు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల ఆకస్మిక తనిఖీలు

☆ పాఠశాలలు, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అధికారుల సమీక్ష

**కొండపాక , జూలై 14( ప్రజా జ్యోతి):-** కుకునూరు పల్లి మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎంపీడీఓ, ఎంఈఓ, ఎంపీఓలు మంగళవారం కుకునూరుపల్లి మండలంలోని కుకునూరుపల్లి, తిప్పారం, మాత్‌పల్లి, మేదినిపూర్ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల గ్రామపంచాయతీల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు (గ్రాూ), ప్రాథమిక పాఠశాలల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పాఠశాల ప్రాంగణాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను తనిఖీ చేసి, అవసరమైన చోట తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాలలు, గ్రామాల్లో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

☆ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ ధనరాజ్





**ములుగు,జూలై14 (ప్రజాజ్యోతి)** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట జిల్లా ఐవీ ఢనూ డాక్టర్ ధనరాజ్ వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన ములుగులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ లో మందులు,టెస్టులు,జ్వరాలు,మలేరియా,డెంగు ఇతర వ్యాధులకు సంబంధించిన రికార్డు తోపాటు ప్రతిరోజు ఆసుపత్రికి వస్తున్న రోజువారి రోగుల జాబితా రికార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు కావలసిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,ఆసుపత్రికి వచ్చిన రోగులకు అన్ని రకాల టెస్టులు నిర్వహించి కావలసిన మందులు ఇచ్చి ఈ సీజన్లో ప్రజలు ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని ప్రజలకు సూచనలు ఇవ్వాలని, వైద్యాధికారితోపాటు ఇబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు వైద్యాధికారి దీప్తి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి
# సహాయ నిధి పేదలకు వరం



**కొండపాక, జూలై 14 (ప్రజాజ్యోతి):-** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఆర్థిక భరోసా కల్పించే వరంగా నిలుస్తోందని కుకునూరుపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు డు ఆకుల భద్రప్ప అన్నారు. తిప్పారం గ్రామానికి చెందిన గడ్డం ఎల్లమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఈరోజు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల భద్రప్ప మాట్లాడుతూ, పేద ప్రజలకు అత్యవసర సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటోందని పేర్కొన్నారు.

## ఫోటోగ్రాఫర్ యూనియన్
# కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కొండపాక, జూలై 14:( ప్రజా జ్యోతి):** కుకునూరుపల్లి మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా గూడూరి సాయిబాబ, ఉపాధ్యక్షుడిగా గడ్డం నరేష్, క్యాషియర్‌గా అన్నమైన బాలనర్సయ్య ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా చింతల స్వామి, ఈగ చంద్రం, పాల పరశురాంలను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, వృత్తి అభివృద్ధి, సభ్యుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, యూనియన్ బలోపేతంతో పాటు సభ్యుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని, అందరి సహకారంతో యూనియన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు.

## మోసం చేసిన బంగారం వ్యాపారులపై చర్య తీసుకోవాలి

**అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్**



**తాండూరు జులై 14 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని బంగారం దుకాణాల నిర్వాహకులు అమాయక ప్రజలను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు పట్టణంలోని బంగారం దుకాణాల నిర్వాహకులు 24 క్యారెట్ల బంగారం అని నమ్మించి 18 క్యారెట్ల బంగారం ఇవ్వడంలో ఎంత మోసం ఉందో అర్థం అవుతుందని చెప్పారు. బంగారం కొనుగోలు చేసిన ప్రజలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీఎస్టీ బిల్లు ఇవ్వకుండా, దుకాణం పేరుతో ఉన్న ఒక సాదరణ లెటర్ ప్యాడ్ పై చేతిరాతతో రాసి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. బంగారం కొన్నామనే సంతోషాన్ని కూడా తుంగలో తొక్కిన వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బయటపడిన ఈ మోసాన్ని చూస్తుంటే ఎంతోమంది అమాయక ప్రజలు ఉంటారనే అనుమానం వ్యక్తం చేశారు. బంగారం ధరలు అత్యధికంగా ఉండడంతో వందల సంఖ్యలో మోసపోతున్నారని చెప్పారు. తూకంలో మోసం చేయడం కోసం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న బంగారం వ్యాపారుల పైన ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

## ఎస్ఐఆర్-2026 పనులను పరిశీలించిన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 14(ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ వనస్థలిపురం పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్-2026 ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హయత్ నగర్‌లోని రెడ్డి కాలనీ, ఆదర్శనగర్ వార్డు కార్యాలయం, వనస్థలిపురం ఫేజ్-2లోని హిల్ కాలనీ,చింతలకుంట ప్రాంతాల్లో కొనసాగుతున్న సర్వే ఎన్యుమరేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బిఎల్వోలు(బూత్ లెవెల్ ఆఫీసర్స్) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ, ఓటర్ల వివరాల నమోదు తదితర అంశాలను జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహతో పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే అర్హులైన ప్రతి ఓటర్ వివరాలు తప్పకుండా నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న ఫారాలను త్వరితగతిన పూర్తి చేసి నిర్ణీత గడువులోపు సర్వే పూర్తి చేయాలని బిఎల్వో లు, సంబంధిత అధికారులను జోనల్ కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

## మార్కెట్లను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత

- ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా అవగాహన కల్పిస్తాం
- గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 14(ప్రజాజ్యోతి) :** మార్కెట్ యార్డులను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. మార్కెట్ కు వచ్చే రైతులు వ్యాపారులు వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు మార్కెట్ కమిటీ ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మార్కెట్ యార్డులు ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మార్కెట్లోకి వచ్చే ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రాంతంలోనే వేయాలని సూచించారు. పరిశుభ్రత వల్ల మార్కెట్లో ఆరోగ్య కరమైన వాతావరణం నెలకొంటుందని రైతులు వ్యాపారులు వినియోగదారులు సహకరిస్తే మార్కెట్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చునని చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజల సహకారంతో మార్కెట్లో పరిశుభ్రతను మరింత మెరుగుపరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు బండి మధుసూదన్ రావు, మెగావత్ గణేష్ నాయక్, చన్ రెడ్డి రఘుపతి రెడ్డి, నవీన్, శేఖర్, సాయి, భార్గవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో ఘనంగా బోడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు





**ఉప్పల్, జూలై 14,(ప్రజాజ్యోతి):** ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా) ఆధ్వర్యంలో క్లబ్ ఉపాధ్యక్షుడు బోడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి ఆనంద నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బోడ ప్రవీణ్‌ను పూల గుచ్ఛం, శాలువా, జ్ఞాపికతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం బోడ ప్రవీణ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందంగా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఎలక్ట్రానిక్) సభ్యులు ఇడపాక సురేష్, కశీదుకూరి ప్రశాంత్, బి వి రాజ్, షేక్ పాషా,నెమ్మది వెంకన్న, పలువురు జర్నలిస్టులు పాల్గొని బోడ ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





**పరిగి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో పీఎస్--214 సిద్ధార్థ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) హెల్ప్‌డెస్క్ కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులను అలాగే వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహెర్ అలీ ని ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ, ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ తదితర అంశాలపై వివరాలను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ రవి, సంతు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

- మెట్ట పంట పొలాలకు ఎకరాకు 8 వేయిలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి
- జాయింట్ కలెక్టర్ వెంకటాచారి కి మెమోరండం - కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతు సంఘం ధర్నా
- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్య పద్మ



**కొడంగల్ జూలై 14 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లాలోని అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ్యపద్మ డిమాండ్ చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ కు మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశ్య పద్మ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రాబ్లం వల్ల తక్కువ వర్షపాతం నమోదయిందని అన్నారు. వరికి ప్రత్యన్నయ్య మెట్ట పంటలను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా ఎకరాకు 8000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశించినంతగా వానలు పడడం లేదని ఈ సంవత్సరం సేద్యం ఎలా ఉంటుందని భయాందోళనతో రైతులు విత్తనాలు నాటారన్నారు. దాదాపు 30 శాతం విత్తనాలు మొలకత్తలేదని, నకిలీ విత్తనాల బెడద వల్ల కొన్ని జిల్లాలలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. మిట్ట పంటలకు అవసరమయ్యే విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వరి పండిన పొలాలకు మిట్ట పంటలకు మళ్లించాలంటే అవసరమైన భూసారాన్ని పెంచడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, మంచి దిగుబడి ఉండదని, పంటలకు మద్దతు ధరలు అమలవుతాయా లేదా అన్న సందేహంతో రైతులు ఆందోళన పడుతున్నారన్నారు. రైతులకు దయ్యాన్ని ప్రోత్సాహాన్ని ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మిట్ట పంటలన్నిటికీ మద్దతు ధరలను గ్యారెంటీగా అమలు కావడానికి మార్కెట్ శక్తులను నియంత్రించాలని, అవసరమైన మార్కెట్ జోక్యం నిధులను కేటాయించి మద్దతు ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ధైర్యంగా భవిష్యత్తులో కూడా పంటల మార్పిడి విధానాన్ని అమలు చేయడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రైతు అనుకూల చర్యలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు విజయలక్ష్మి పండిత్, మాజీ విద్యార్థి నాయకుడు పీర్ ముహమ్మద్, అనంతయ్య విమలమ్మ, సావిత్రమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ భారత యువతను ప్రపంచ నాయకత్వం వైపు నడిపించే మహాశక్తి

- నిజాయితీ తాత్కాలికంగా ఒంటరిని చేయవచ్చు... కానీ శాశ్వతంగా ప్రపంచం గౌరవించే నాయకుడిని చేస్తుంది.
- భారత యువత నైపుణ్యంతో పాటు నైతికతను అలవర్చుకుంటే, ప్రపంచాన్ని నడిపించే శక్తిగా భారత్ అవతరిస్తుంది.



**రాంపల్లి, జూలై 14,(ప్రజాజ్యోతి) :** ప్రపంచం వేగంగా మారుతోంది. కృత్రిమ మేధస్సు, సాంకేతిక విజ్ఞానం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ప్రపంచీకరణ వంటి మార్పులు యువతకు అపారమైన అవకాశాలను తెరుస్తున్నాయి. అయితే ఈ అవకాశాల మధ్య ఒక ప్రమాదకరమైన ధోరణి కూడా పెరుగుతోంది. అది విజయం కోసం విలువలను వదిలేయడం. కొందరు అబద్ధాలు, మోసాలు, అడ్డదారులు, తప్పుడు ప్రచారాలు, తక్షణ లాభాలనే విజయానికి కొలమానంగా భావిస్తున్నారు. కానీ చరిత్ర చెబుతున్న గొప్ప సత్యం ఒక్కటే. నిజాయితీపై నిలిచిన విజయమే శాశ్వత విజయం. తాత్కాలికంగా మోసం గెలిచినట్లు కనిపించినా, చివరికి నిలిచేది నిజాయితీ మాత్రమే. నేటి యువత ఎక్కువగా సామాజిక మాధ్యమాల్లో కనిపించే కృత్రిమ జీవితాలను చూసి వాటినే నిజమైన విజయంగా భావిస్తోంది. ఖరీదైన వస్తువులు, విలాసవంతమైన జీవితం, క్షణాల్లో సంపాదించిన పేరు, లక్షల మంది అనుచరులు ఉన్నంత మాత్రాన ఎవరో గొప్పవారిగా మారరు. వ్యక్తిత్వాన్ని నిర్మించేది సంపద కాదు; సత్యనిష్ఠ, క్రమశిక్షణ, నైతిక విలువలే. నిజాయితీ గల వ్యక్తి జీవితంలో ఒక దశలో ఒంటరిగా కనిపించవచ్చు. ఎందుకంటే అతడు అన్యాయానికి మద్దతు ఇవ్వడు. తప్పును తప్పే అంటాడు. స్వలాభం కోసం తన విలువలను అమ్ముకోడు. అందుకే కొందరు అతడిని దూరం చేసుకోవచ్చు. అయితే ఆ ఒంటరితనం ఓటమి కాదు. అది వ్యక్తిత్వాన్ని మరింత దృఢంగా తీర్చిదిద్దే సాధన. నిజాయితీ ఉన్న వ్యక్తికి కొద్దిమంది స్నేహితులే ఉండవచ్చు. కానీ ఆ స్నేహం జీవితాంతం నిలుస్తుంది. అబద్ధాలపై నిర్మించిన వంద సంబంధాల కంటే నిజాయితీతో ఏర్పడిన ఒక్క సంబంధమే విలువైనది. నమ్మకమే మనిషి సంపాదించగలిగే అత్యంత గొప్ప ఆస్తి. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. ఈ యువశక్తి సరైన దిశలో పయనిస్తే ప్రపంచ నాయకత్వం భారతదేశం చేతుల్లోకి రావడం అసాధ్యం కాదు. కానీ ఆ నాయకత్వానికి పునాది కేవలం సాంకేతిక నైపుణ్యం కాదు. నైతికత, నిజాయితీ, బాధ్యత, దేశభక్తి కూడా అంతే అవసరం. ప్రపంచంలోని అగ్రశ్రేణి సంస్థలు ఉద్యోగులను ఎంపిక చేసేటప్పుడు కేవలం విద్యార్హతలను మాత్రమే చూడడం లేదు. వారి నిజాయితీ, బాధ్యతాయుత వైఖరి, జట్టు భావన, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలను కూడా పరిశీలిస్తున్నాయి. ఎందుకంటే జ్ఞానం నేర్పించవచ్చు. కానీ నిజాయితీని బలవంతంగా నేర్పించడం సాధ్యం కాదు. నిజాయితీ అంటే కేవలం అబద్ధం చెప్పకపోవడం కాదు. సమయాన్ని గౌరవించడం, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, పరీక్షల్లో కాపీ కొట్టకపోవడం, ఇతరుల శ్రమను దొంగిలించకపోవడం, అవినీతికి దూరంగా ఉండడం, చిన్న పని అయినా బాధ్యతతో చేయడం కూడా నిజాయితీయే. విద్యార్థి జీవితంలో చిన్నచిన్న రాజీలు భవిష్యత్తులో పెద్ద అవినీతికి దారితీస్తాయి. పరీక్షల్లో కాపీ కొట్టడం, ప్రాజెక్టులను ఇతరుల నుండి కొనడం, నకిలీ ధృవపత్రాలు ఉపయోగించడం, తప్పుడు అనుభవ పత్రాలు సమర్పించడం వంటి అలవాట్లు వ్యక్తిత్వాన్ని లోపల నుంచే బలహీనపరుస్తాయి. అలాంటి వ్యక్తి జీవితంలో ఎప్పుడూ భయంతోనే జీవిస్తాడు. ఇక నిజాయితీ గల వ్యక్తి మనశ్శాంతితో జీవిస్తాడు. తన నిర్ణయాలపై అతనికి విశ్వాసం ఉంటుంది. సమాజం ముందు తలెత్తుకుని నిలబడగలడు. ఒక మంచి నాయకుడికి అవసరమైన ప్రధాన లక్షణం ఇదే. భారతీయ సంస్కృతి ఎప్పుడూ "సత్యమేవ జయతే" అనే మహావాక్యాన్ని ప్రపంచానికి అందించింది. సత్యం చివరికి గెలుస్తుందనే విశ్వాసమే మన నాగరికతకు బలమైన పునాది. ఈ విలువలను మళ్లీ యువతలో బలంగా నాటాల్సిన అవసరం ఉంది. ప్రపంచ స్థాయిలో భారతదేశం నాయకత్వం వహించాలంటే మన యువత కేవలం ఉద్యోగార్థులుగా కాకుండా, ఉద్యోగాలు సృష్టించే పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా, విధాన నిర్ణేతలుగా, విలువలతో కూడిన ప్రజా నాయకులుగా ఎదగాలి. అందుకు నిజాయితీనే మొదటి అర్హత.

**యువత గుర్తుంచుకోవలసిన ఐదు జీవిత సూత్రాలు ఇవి :**

సత్యాన్ని ఎప్పుడూ విడిచిపెట్టవద్దు.
విజయం కోసం విలువలను అమ్ముకోవద్దు.
అన్యాయం ముందు మౌనం కూడా తప్పే అని గుర్తుంచుకోండి.
మీ ప్రతిభకు నైతికతను జోడించండి.

భారతదేశం గౌరవాన్ని ప్రపంచ వేదికపై పెంచే బాధ్యత మీ భుజాలపై ఉందని ఎప్పుడూ గుర్తుంచుకోండి. భారత యువత ప్రపంచాన్ని నడిపించే శక్తిగా మారాలంటే చేతిలో సాంకేతికత ఉండాలి, హృదయంలో దేశభక్తి ఉండాలి, ఆలోచనలో విజ్ఞానం ఉండాలి, వ్యక్తిత్వంలో నిజాయితీ ఉండాలి. అప్పుడే భారతదేశం విశ్వగురువుగా మాత్రమే కాకుండా, విశ్వనాయకుడుగా కూడా ఎదుగుతుంది.

**ముగింపు సందేశం :** నిజాయితీ కొన్నిసార్లు మిమ్మల్ని ఒంటరిగా నిలబెడుతుంది. కానీ అదే నిజాయితీ ఒక రోజు ప్రపంచం ముందుకు తీసుకువచ్చి నాయకుడిగా నిలబెడుతుంది. యువత విజయం కోసం పరుగెత్తకండి; విలువల కోసం జీవించండి. విజయం స్వయంగా మీ వెంట వస్తుంది. "నిజాయితీ వ్యక్తిత్వానికి పునాది... వ్యక్తిత్వమే ప్రపంచ నాయకత్వానికి నాంది."

డా. గంప విజయకుమార్ ప్రిన్సిపాల్ & ప్రొఫెసర్, ఫార్మసీ విభాగం, కెజిఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, రాంపల్లి, హైదరాబాద్ అధ్యక్షులు -- అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ శాఖ కోశాధికారి - ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ శాఖ

# జూలై 16న శ్రీ జగన్నాథ యాత్ర

**శ్రీ జగన్నాథ స్వామి రామ్‌గోపాల్ ట్రస్ట్**

**హైదరాబాద్, జూలై 14 (ప్రజా జ్యోతి) :** ప్రతీ ఏటా ప్రతిష్టాత్మక జగన్నాథ పురి రథయాత్రతో పాటుగా, శ్రీ జగన్నాథ స్వామి, బలభద్ర స్వామి, సుభద్రా దేవిల రథయాత్రను ఈనెల 16న సికింద్రాబాద్ లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ జగన్నాథ స్వామి రామ్‌గోపాల్ ట్రస్ట్ ప్రతినిధులు మంగళవారం నాడిక్కడ మీడియాకు తెలిపారు. వారు మాట్లాడుతూ జనరల్ బజార్‌లో ఉన్న జగన్నాథ ఆలయం నుండి గత 130 ఏళ్లుగా ఈ ట్రస్ట్ క్రమం తప్పకుండా ఈ రథయాత్రను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో దర్శనం కోసం ఆలయ ద్వారాలు ఉదయం 6:45 గంటలకు తెరిచి మధ్యాహ్నం 1:00 గంటలకు మూసివేయబడతాయని తెలిపారు. ఆ తర్వాత, సాయంత్రం 4:00 గంటలకు ఆలయం నుండి రథయాత్ర ఊరేగింపు ప్రారంభం అవుతుందన్నారు. ఇది జనరల్ బజార్ మీదుగా సాగి, సాయంత్రం 6:30 నుండి రాత్రి 11:00 గంటల వరకు ఎం.జి. రోడ్ వద్ద కొనసాగుతుందని తెలిపారు. అనంతరం హిల్ స్ట్రీట్, రాణిగంజ్ మీదుగా సాగి, మరుసటి రోజు తెల్లవారుజామున సుమారు 4:00 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటుందని పేర్కొన్నారు.






## ఎన్యూమరేషన్ ఫారం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, జూలై 14 (ప్రజాజ్యోతి) :** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని సంబంధిత బీఎల్వోకు అందజేశారు. 216 బూత్ పరిధికి చెందిన బీఎల్వో తాజ్ బేగం కి ఫారాన్ని సమర్పించి ఎన్నికల జాబితా సవరణ కార్యక్రమానికి సహకరించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడైన ఓటరు పాల్గొని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, కౌన్సిలర్ రవి తోపాటు మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## డైట్‌లో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం

**డీసెట్ క్వాలిఫై అభ్యర్థులకు అవకాశం**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 14(ప్రజా జ్యోతి) :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ డైట్ వికారాబాద్ కళాశాలతో పాటు ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో భర్తీ కాకుండా మిగిలిన సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేయనున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఘని తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, డీసెట్-2026లో అర్హత సాధించిన అభ్యర్థులు నిబంధనల ప్రకారం డీఎల్ఈడీ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ డైట్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఈనెల 16, 17 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రైవేట్ డీఈడీ కళాశాలల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూలై 18 నుండి 21 వరకు మధ్యాహ్నం 2 గంటల వరకు అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. ఖాళీ సీట్ల వివరాలు డీసెట్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, మరిన్ని వివరాల కోసం 7780740880 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు



**కోడంగల్ జులై 14 ప్రజా జ్యోతి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం మరియు రైతులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కొడంగల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సత్యనారాయణకు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల పా అధ్యక్షులు దామోదర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, ఏరన్ పల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబం మరియు రైతులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వెంటనే కేసు నమోదు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తలారి మల్లేష్ ముదిరాజ్, గుండ్లకుంట బాలరాజ్, ఏర్పుల మోహన్, మహమ్మద్ రఫీ, గౌరీ శంకర్, జగన్మోహన్,మాజీ సర్పంచ్ అంజి, వెంకట్ రెడ్డి,లక్మిపల్లి వెంకటయ్య,అప్పు, ఇర్ఫాన్ భాస్కర్,తలారి వెంకట్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటగాళ్లకు 'గేమ్ చేంజర్ అవార్డు'లు ప్రదానం

**టీజీ-20తో తెలంగాణ క్రీడాభివృద్ధికి బీబీజీ గ్రూప్ మద్దతు**




**హైదరాబాద్, జూలై 14 (ప్రజాజ్యోతి) :** శ్రీనిధి యూనివర్సిటీ టీజీ-20 లీగ్-2026 ముగింపు సందర్భంగా టోర్నీకి అధికారిక స్పాన్సర్‌గా వ్యవహరించిన సంస్థ, అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు 'గేమ్ చేంజర్ అవార్డు'లను ప్రదానం చేసినట్లు బీబీజీ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆయన మాట్లాడుతూ తెలంగాణ క్రీడా రంగ అభివృద్ధికి తమ నిబద్ధతను బీబీజీ గ్రూప్ పునరుద్ఘాటించిందని తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తా యని తెలిపారు. సమాజ అభివృద్ధికి ఎల్లప్పుడూ తమ సంస్థ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. బీబీజీ గ్రూప్ ద్వారా బంగారు తల్లి ఫౌండేషన్ ద్వారా బాలికల సాధికారతకు సేవలందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో క్రీడా సంస్కృతి అభివృద్ధికి భవిష్యత్తులోనూ తోడ్పాటును కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## పెద్దలింగాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్ పై అవగాహన కార్యక్రమం

ఇల్లంతకుంట జూలై 14(ప్రజజ్యోతి)
భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన 'సర్ 'లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగపూర్ గ్రామంలో 2,9,10 వ వార్డులలో 'సర్ 'ప్రక్రియను పరిశీలించిన సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సవరణ కోసం తీసుకువచ్చిన ప్రక్రియలో





ప్రతి ఒక్కరు భాగస్వాములై ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఓటు హక్కును పొందాలని అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును అందించారని ఓటు హక్కు ద్వారా ప్రజాస్వామ్యాన్నికాపాడుకోవడానికి ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు గ్రామంలో ఓటరు నమోదు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయడానికి పాలకవర్గంతో కలిసి ఓటరు నమోదు కార్యక్రమం ఎలా జరుగుతుందో తెలుసుకోవడానికి తాను క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. ఓటర్లు ప్రతి ఒక్కరు అధికారులకు పూర్తిస్థాయి సమాచారం ఇవ్వాలని కోరారు ఓటరు నమోదుకు కావలసిన వివరాలను అందించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి సమాచారాన్ని అందించి 'సర్' లో భాగస్వాములు కావాలని అన్నారు
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎద్దు విజయ, లింగంపల్లి అనిల్ కుమార్, గొడిసెల రజినీకాంత్, మరియు నిర్మల ,అనూష యూత్ సభ్యులు బట్టు అనిల్, చిట్యాల సంజిత్, బంగారి రమేష్,శ్రావణపల్లి జాన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఓటరు జాబితా సవరణపై అవగాహన కార్యక్రమం

ముస్తాబాద్, జులై 14 ( ప్రజా జ్యోతి ):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు మాట్లాడుతూ, ప్రతి ఓటరు తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు సకాలంలో చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలందరూ సహకరించాలని కోరారు.
గూడూరు గ్రామంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఇప్పటికే 80 శాతం పూర్తయిందని తెలిపారు. మిగిలిన అర్హులైన ఓటర్లు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను సరిచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, గ్రా మస్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కూరగాయల పంటలతో రైతులకు అధిక లాభాలు

– మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 14 ప్రజాజ్యోతి:
పెద్దపల్లి మండలంలోని బందంపల్లి, ఆపన్నపేట శివార్లలో సాగు చేస్తున్న కూరగాయల తోటలను మండల ఉద్యానవన విస్తరణ అధికారి బి. రాము మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలైన వరి, పత్తి, మొక్కజొన్నలతో పాటు పంట మార్పిడి విధానాన్ని అనుసరించి ప్రత్యామ్నాయంగా



కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని సూచించారు. మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడంతో పాటు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. బోర్లు, బావుల కింద డ్రిప్ సేద్యంతో ఉద్యాన పంటలను సాగు చేస్తే నీటి వినియోగం తగ్గడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. కూరగాయల సాగులో మల్చింగ్ పద్ధతిని తప్పనిసరిగా పాటించాలని, దీనివల్ల కలుపు నివారణతో పాటు తేమ సంరక్షణ జరిగి దిగుబడి పెరుగుతుందని వివరించారు.
టమాట, మిర్చి, వంకాయ కూరగాయల నారును ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో అందజేస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రైతులకు పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై పలు సూచనలు, సలహాలు అందించారు.
ఈ కార్యక్రమంలో రైతులు పొలం శ్రీనివాస్, దామోదరి శ్రీనివాస్, సంపత్‌తో పాటు పలువురు కూరగాయల సాగుదారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ యశోదా లో రోబోటిక్ యూరాలజీ సేవలు

- స్థానికంగానే కిడ్నీ వ్యాధులకు ప్రత్యేక కన్సల్టేషన్ ప్రారంభం
- డాక్టర్ కౌశిక్ అమన్చర్ల యశోద హాస్పిటల్

కరీంనగర్ టౌన్ జులై 14( ప్రజా జ్యోతి ) కరీంనగర్ ప్రాంత ప్రజలకు అత్యాధునిక రోబోటిక్ యూరాలజీ, కిడ్నీ మార్పిడి సేవలు మరింత చేరువయ్యాయి. రోగుల సౌకర్యార్థం హైదరాబాద్ సోమాజిగూడలోని యశోదా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నగరంలో ప్రత్యేక కన్సల్టేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఆస్పత్రి కన్సల్టెంట్ యూరాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ కౌశిక్ అమన్చర్ల తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిడ్నీ, ప్రోస్టేట్, మూత్రాశయం, మూత్రనాళాల వ్యాధుల చికిత్స కోసం ఇకపై హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నిపుణుల సలహాలు, ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన, ఫాలోఅప్ సేవలు పొందవచ్చన్నారు. తమ ఆస్పత్రిలో కిడ్నీ, ప్రోస్టేట్ క్యాన్సర్లు, పెద్దదైన ప్రోస్టేట్ (బీపీహెచ్), మూత్ర ఆపుకోలేని సమస్యలతో పాటు పిల్లల యూరాలజీ వ్యాధులు, మగవారి సంతానలేమికి సమగ్ర చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్ కౌశిక్ చెప్పారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్‌ను తొలగిస్తూ ఆరోగ్యకరమైన




కిడ్నీ భాగాన్ని సురక్షితంగా కాపాడవచ్చన్నారు. అలాగే రోబోటిక్ రాడికల్ ప్రోస్టెటెక్టమీ ద్వారా తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పితో రోగులు వేగంగా కోలుకుంటారని వివరించారు. వయసు పైబడిన వారు కూడా తగిన జాగ్రత్తల నడుమ కిడ్నీ దానం చేయవచ్చని, తమ ఆస్పత్రిలో 81, 71 ఏండ్ల వయసున్న వృద్ధుల నుంచి విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేశామని గుర్తుచేశారు. వ్యాధులను ముందుగానే గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని సూచించా. ఈ సమావేశంలో యశోదా హాస్పిటల్స్ కార్పొరేట్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ జి.సుధీర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ స్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో డీఆర్డీఏదే కీలకపాత్ర

- పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే నింపడమే ధ్యేయంగా పనిచేయాలి..
- అధికారులు పనితీరును మరింత మెరుగుపరచుకోవాలి..
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో.జులై 14 (ప్రజాజ్యోతి ) గ్రామీణాభివృద్ధి, పేద కుటుంబాల సంక్షేమం, మహిళల ఆర్థిక సాధికారతకు జిల్లా గ్రామీణ డీఆర్డీఏ అధికారులతో నిర్వహించిన సుదీర్ఘ సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. పెన్షన్లు, బివిజి రామ్ జీ ఉపాధి హామీ పథకం పనులు, ప్లాంటేషన్, స్వచ్ఛ భారత్ మిషన్, బ్యాంకు లింకేజీ, పెన్షన్ల మ్యాపింగ్, హెచ్‌ఆర్ విభాగం పనితీరు, శ్రీనిధి కార్యకలాపాలు, మహిళా సంఘాల బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధిలో డీఆర్డీఏ పాత్ర ఎంతో కీలకమని, పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే సంస్థ ల్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి, ఉన్నతాధికారులు డీఆర్డీఏ పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు మహిళల ఆర్థిక అభ్యున్నతికి బ్యాంకు లింకేజీలు, ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా చర్యలు తీసుకోవాలని
అధికారులకు దిశానిర్దేశం చేశారు.
అదేవిధంగా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన బి





అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) కీలక భూమిక పోషిస్తోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు.
మంగళవారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రధాన ధ్యేయంగా ఉండాలని అన్నారు. ప్రతి అధికారి కర్తవ్యనిష్ఠతో పనిచేస్తూ కార్యాలయాన్ని ఆదర్శవంతమైన సంస్థగా తీర్చిదిద్దాలని సూచించారు. ఏ అంశంలోనూ నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ పనితీరును మరింత అత్యుత్తమ స్థాయికి తీసుకె వి జి రామ్ జి పనులను గ్రామాల అభివృద్ధిలో భాగంగా పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)
అశ్విని తానాజీ వాకడే, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ గీత, డీఆర్డీఏ కార్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలకు చిక్కిన మున్సిపల్ ఏఈ

- రూ.2 లక్షల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారి
- రంగంపల్లిలోని అద్దె నివాసంలోనే ఏసీబీ వల
- ఇంటి సోదాల్లో రూ.32.31 లక్షల నగదు స్వాధీనం
- మున్సిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ రికార్డుల తనిఖీ
- పూర్తి వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 14 ప్రజాజ్యోతి: పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో, పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి ప్రాంతంలో ఆయన అద్దెకు ఉంటున్న నివాసంలోనే కరీంనగర్ ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఏసీబీ వెల్లడించిన వివరాల ప్రకారం, తెనుగువాడ హిందూ శ్మశాన వాటికతో పాటు కునారం రోడ్డులోని శ్మశానవాటిక అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు రూ.12.28 కోట్ల విలువైన తుది బిల్లును టెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ), హైదరాబాద్‌కు ఆమోదం కోసం పంపించేందుకు కాంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఫిర్యాదు అందడంతో పక్కా ప్రణాళికతో ఉచ్చుపన్ని, లంచం స్వీకరిస్తున్న సమయంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి అరెస్టు అనంతరం రంగంపల్లిలోని అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అనంతరం ఏసీబీ బృందం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన ఫైళ్లు, బిల్లులు, ఒప్పంద పత్రాలు, ఇతర రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. కేసు దర్యాప్తులో భాగంగా పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకుని పరిశీలిస్తున్నట్లు సమాచారం. తదనంతరం ఏసీబీ డీఎస్పీ మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నిందితుడి వద్ద నుంచి రూ.2 లక్షల లంచం నగదు స్వాధీనం చేసుకున్నామని, ఇంటి సోదాల్లో రూ.32.31 లక్షల నగదు లభ్యమైందని, కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరుస్తామని తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచినట్లు పేర్కొన్నారు.





ఇంజనీర్‌గా పనిచేస్తున్న కల్లేపల్లి సతీష్ కుమార్ మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కాడు. కాంట్రాక్టర్‌కు సంబంధించిన తుది బిల్లును ప్రాసెస్ చేసి అధికారిక ఆమోదం కోసం పంపించేందుకు ఆయన అద్దె నివాసంలో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు రూ.32,31,900 నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఈ నగదు భూమి కొనుగోలుకు సంబంధించిన లావాదేవీల కోసం ఉంచినట్లు తెలుస్తోంది. అయితే నగదు మూలాలు, లావాదేవీలకు సంబంధించిన పూర్తి వివరాలపై ఏసీబీ ఈ ఘటనతో పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఏసీబీ అధికారులు ఇంజినీరింగ్ విభాగంలో జరిగిన పనులు, బిల్లుల ప్రాసెసింగ్, ఇతర లావాదేవీలపై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## రెండు లక్షల బీమా చెక్క అందజేసిన

నా నాస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు




గంభీరావుపేట జూలై 14 (ప్రజా జ్యోతి);
గంభీరావుపేటమండల కేంద్రంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ వారు గత రెండు నెలల క్రితం దాసరి దేవరాజు అనే రైతు అనారోగ్యంతో మృతి చెందగా బ్యాంకులో పీఎం జె జె బి వై ఇన్సూరెన్స్ ఉండగా మంగళవారం ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద రెండు లక్షల రూపాయలు చెక్కును నాఫ్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు గారి చేతుల మీదుగా దాసరి దేవరాజు కుటుంబ సభ్యులైన అతని భార్య దాసరి చంద్రకళ కి చెక్కు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ సురభి ప్రవీణ్ రావు మరియు ఫీల్డ్ ఆఫీసర్ దుర్గం, సొసైటీ సీఈవో సందుపట్ల రాజిరెడ్డి, అక్కపల్లి నాగరాజు లు పాల్గొన్నారు.

## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని బర్తరఫ్ చేయాలి.

- గంభీరావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్

గంభీరావుపేట జూలై 14 (ప్రజా జ్యోతి);
శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులుగా నియమితులైన పోచబోయిన శంకరమ్మ యాదవ్ పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, ఆయనను పదవి నుండి వెంటనే భర్త రఫ్ చేయాలని గంభీరావుపేట యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఫ్లెక్సీలో తన



తండ్రి ఫోటో లేదని 82 ఏళ్ల యాదవ బీసీ మహిళను అహంకార ధోరణితో అవమానపరచడం సరైనది కాదని మండిపడ్డారు.ప్రోటోకాల్ కు ఏమైనా అభ్యంతరాలు ఉంటే పార్టీ అంతర్గతంగా చర్చించుకోవాలి తప్ప బహిరంగంగా యాదవ బీసీ మహిళ శంకరమ్మ ను అవమానపరచడం సరైనది కాదని వెంటనే ఆమెకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యాదవులతో కలిసి ఉద్యమిస్తామని కృష్ణ కాంత్ యాదవ్ హెచ్చరించారు.

## శీతల భవాని ఉత్సవాల్లో పాల్గొన్న పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి

ధర్మారం జూలై14(ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో ఘనంగా నిర్వహించిన శీతల భవాని అమ్మవారి ఉత్సవాల్లో పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్ రెడ్డి,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు,కుల



పెద్దలు,మహిళలు కోలాటాలు,నృత్యాలతో అతిథులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డీసీపీ భూక్య రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించుకోవడంతో పాటు శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగేలా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.శీతల భవాని అమ్మవారిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా,ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సంగీత ఆంజనేయులు,ఉపసర్పంచ్ సామల నాగభూషణం,వార్డు సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ

సుల్తానాబాద్: జూలై 14( ప్రజా జ్యోతి)
శ్రీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రేమతో అన్నప్రసా



దాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, ప్రతి అమావాస్య రోజున ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాలకు బియ్యం, నిత్యావసర సరుకులు, పండ్లు పంపిణీ

ధర్మారం,జులై14(ప్రజా జ్యోతి న్యూస్):
పీపుల్స్ యువసేన 892/2025 సర్వ్ టు సొసైటీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలకు 50 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులు,విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పీపుల్స్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల సంజీవరావు మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడంలో యువత ఎల్లప్పుడూ ముందుండాలని,దేశం పట్ల, ప్రజల పట్ల సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.పెద్దపల్లిలో ఎన్నో ఏళ్లుగా మానసిక వికలాంగుల విద్యార్థులకు సేవలందిస్తున్న స్ఫూర్తి పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ, తమ వంతు సహాయంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.భవిష్యత్తులో యువత చెడు మార్గాలకు దూరంగా ఉండి



సన్మార్గంలో పయనిస్తూ వ్యక్తిగత లక్ష్యాలను సాధించడంతో పాటు సామాజిక సేవలోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు.అనంతరం రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ,పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవరావు 19వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు ఎలువాక రమేష్, జంగ కుమార్, బండి సుమన్, మహేందర్, స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల నిర్వాహకులు మొగిలి, ఉపాధ్యాయులు సౌజన్య, శారదా,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవరావు మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి

**సత్తుపల్లి జూలై14(ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామంలో కొప్పుల చెన్నకేశవరావు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందినారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సీనియర్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, కొప్పుల



ప్రవీణ్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శివవేణు, గ్రామస్తులు ఉన్నారు.

## నా భూమిని నాకు ఇప్పించండి సారూ...!

- అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి - తహశీల్దార్ ఎదుట బాధిత మహిళ రైతు ఆందోళన

**నేలకొండపల్లి, జులై 14 ప్రజా జ్యోతి :** నా భూమి నాకు ఇప్పించాలని మహిళ రైతు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కు వినతి ప్రతం'ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన ధీరావత్ పుష్పావతి కి చెందిన 2 కుంటల భూమిని పక్క రైతు ఆక్రమించుకున్నారని తహశీల్దార్, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అధికారుల సూచన మేరకు ఇరు వర్గాల వారు డిజిటల్ సర్వే. చేయించామని...సర్వే లో 2 కుంటలు సదరు రైతు భూమిలో ఎక్కువగా ఉందని నిర్ధారించారని పేర్కొన్నారు. కానీ సంబంధిత అధికారులు తన భూమి ని అప్పగించే విషయంలో




పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెందిన భూమిని తమకు అప్పగించాలని...అదే విధంగా ఆక్రమించిన సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు తమకు న్యాయం చేయకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని..అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## ప్రజల యోగక్షేమాలే నాకు ముఖ్యం కూసంపూడి

**సత్తుపల్లి జూలై14(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ రోడ్ నెంబర్ 11 లో జామాయిల్ చెట్టు ప్రమాదవశాత్తు పడిపోగా, దానివలన నాలుగు కరెంట్ స్తంభాలు పూర్తిగా





ధ్వంసం కావడంతో, విషయాలు తెలుసుకున్న 14 వవార్డ్ కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని,చెట్టును ముక్కలుగా కట్ చేసి తొలగించారు. కరెంట్ కు ఇబ్బంది లేకుండా దగ్గరుండి స్తంభాలు నిలిపి,విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డ్ లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత నాదేనని అన్నారు.

## టీజీ 20 లీగ్ రన్నర్స్ జట్టుకు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణు

**ఖమ్మం జూలై14(ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతఇస్తూ తొలిసారిగా నిర్వహించిన ౧+20 లీగ్ తొలి ఎడిషన్ లో అన్విత ఖమ్మం ఏసెస్ జట్టు రన్నరప్ నిలిచి





ఖమ్మం జిల్లాకు విశేష గౌరవాన్ని తీసుకుని వచ్చింది. ఈ సందర్భంగా మొట్ట మొదటి సారిగా జిల్లా కు విచ్చేసిన సదర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు టీమ్ సభ్యులకు స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అదే విధంగా అన్విత ఖమ్మం ఏసెస్ జట్టులో సభ్యులను,జట్టులో ఆడిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తనయుడు సహేంద్ర విక్రమాదిత్యను, నందిని విక్రమార్క మల్లు లను శ్రేణులతో కలిసి శాలువాతో సత్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లిలో కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

- పేదింటి ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది

**ఆళ్ళపల్లి,జూలై14. (ప్రజా జ్యోతి)** ఆళ్ళపల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకం కింద ఏడుగురు లబ్ధిదారులకు7.00.812/- చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ఒక్కో లబ్ధిదారునికి రూ.1,00,116 చొప్పున చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గడ్డం ఉమారాణి, డీటీ బాధావత్ భద్రు,ఆళ్ళపల్లి సర్పంచ్ వాసం సుష్మిత, మర్కోడు సర్పంచ్ సుతారి రామాదేవి, రామాంజిగూడెం సర్పంచ్ మోకాళ్ల చంద్రశేఖర్, ఆనంతోగు సర్పంచ్ కల్తీ వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి పథకం ఎంతో ఉ



పయోగపడుతోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆళ్ళపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, నాయకులు ఎం.డి. అతహర్, పాయం సత్యనారాయణ, పానుగంటి మంగ, తాళ్లపల్లి కృష్ణారి, సుతారి కృష్ణ, ఉల్లోజు భరత్, సాయి, తాళ్లపల్లి చిరంజీవి, శ్రీరామ్. సంపత్ బింగి రవి తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణకు వెళ్లిన జర్నలిస్టులను అడ్డుకోవడం సరికాదు

- పినపాక మండల రిపోర్టర్ల జేఏసీ ఖండన

**పినపాక, జూలై 14 (ప్రజాజ్యోతి)** పినపాక మండలం బండగిరి నగరంలో విధి నిర్వహణ కోసం వెళ్లిన జర్నలిస్టులను "ఇక్కడికి రావద్దు" అంటూ అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం సరైన విధానం కాదని పినపాక మండల రిపోర్టర్లు ఖండించారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో సమావేశమైన పాత్రికేయులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై ఆంక్షలు విధించడం, కేసులు నమోదు చేస్తామనడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అటవీ ప్రాంతాల్లో మీడియా ప్రవేశంపై ప్రభుత్వం లేదా సంబంధిత శాఖ చట్టపరమైన నిబంధనలు జారీ చేస్తే వాటికి అనుగుణంగానే వ్యవహరిస్తామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పినపాక మండల పాత్రికేయులు కోరారు.



## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈ సాయినాథ్‌కు ఘన స్వాగతం ఐఎన్‌టియుసి

- శాలువాతో సత్కరించిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు

**సత్తుపల్లి జూలై14(ప్రజా జ్యోతి)** నూతనంగా జె.వి.ఆర్. సి.హెచ్.పి.లో సెక్షన్ ఇంజనీర్ ఈ అండ్ ఎం గా బాధ్యతలు స్వీకరించిన సాయినాథ్ ని ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు స్వాగతం గా ఆహ్వానించి, వారి బృందం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా మంగళవారం సత్కరించారు.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, జె.వి.ఆర్. సి.హెచ్.పి.కి విచ్చేసిన సాయినాథ్ కి హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.గత కొంతకాలంగా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఈ అండ్ ఎం గా సేవలందించిన



సోమశేఖర్,సత్తుపల్లి ఏరియా ఇంజనీర్‌గా బదిలీ కావడంతో, వారి స్థానంలో సాయినాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేస్తూ, శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షాట్రాక్ బాబు, బ్రాంచ్ నాయకులు వేణునాద్, యస్వంత్ రెడ్డి, జేవిఆర్ సి ఎచ్ పి ఫిట్ సెక్రటరీ నగేష్, రమేష్, ఇక్బాల్, డి ఎల్ ఆర్ ఇంచార్జి సుభాని, శ్రీను ఐఎన్‌టీయూసీ నాయకులు మరియు పలువురు ఉద్యోగులు,పాల్గొని నూతన అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

## టీజీ 20 రన్నర్స్‌ను ఘనంగా సన్మానించిన యస్‌బిఐటి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** తెలంగాణాలో యువ క్రికెటర్ల నైపుణ్యాల ప్రదర్శనకు గొప్ప వేదికగా నిలిచిన టి.జి.20 క్రీడలలో రన్నర్స్ గా నిలిచిన ఖమ్మం ఏసెస్ ను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల మంగళవారం ఘనంగా సన్మానించింది. కళాశాల విద్యార్థుల కేరింతల మధ్య ఛైర్మన్ గుండాల కృష్ణ, తెలంగాణా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి,అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నందిని విక్రమార్క మల్లు అతిథులుగా పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించి సత్కరించారు. తొలి సీజన్‌లోనే టోర్నీ ఆరంభం నుండే అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరుకున్నారని, రానున్న సీజన్‌లలో తప్పకుండా విజయం సాధించి ఖమ్మం కీర్తిను చాటుతామని గుండాల కృష్ణ ఆశాభావం వ్యక్తం చేసారు.జట్టులోని సభ్యులందరు తమ వంతు పాత్ర పోషించడంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమైనవని నందిని విక్రమార్క మల్లు అభిప్రాయపడ్డారు.కళాశాల వైస్ చైర్మన్ కే. శ్రీచైతన్య మాట్లాడుతూ కళలు, క్రీడలను ప్రోత్సహించడంలో ఖమ్మం జిల్లా ముందుంటుందని, దానికి నిదర్శనమే నేటి ఈ విజయం అని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జట్టు నిలవడంతో ఖమ్మం జిల్లా ప్రజల ఆదరాభిమానాలను జట్టు సభ్యులు పొందగలిగారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా జి.రాజ్‌కుమార్ జిల్లా జట్టు కెప్టెన్ ఛామా వజ్రేంద్ర మిళింద్, సహేంద్ర విక్రమాదిత్య మల్లులతో పాటు జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జట్టు హెడ్ కోచ్ అభిజీత్ ఛటర్జి, టీమ్ మెంటర్ హరిమోహన్, జట్టు ఫ్రాంఛైజ్ ఓనర్ గోపన్న అచ్యుతరావుతో పాటు,



కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగ అధిపతులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల ఆన్‌లైన్ నిబంధనలపై సీపీఎం తీవ్ర ఆగ్రహం

- పట్టాలు రాని రైతులు పట్టాలు ఎక్కడ కొనుక్కోవాలంటూ మండిపాటు
- రైతులను ఇబ్బంది పెడితే తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం - సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న

**పినపాక,జులై 13(ప్రజాజ్యోతి)** ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల బట్టి పంటలు పండుతాయో లేదో తెలియని తీవ్ర ఆందోళనలో ఉన్న రైతాంగాన్ని ఎరువుల ఆన్‌లైన్ నిబంధనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పినపాక మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వాతావరణ శాఖ ఈ ఏడాది వర్షాలు తక్కువగా ఉంటాయని చెబుతున్నప్పటికీ, రైతులు ఎంతో ఆశతో పెట్టుబడులు పెట్టి పంటలు వేస్తున్నారన్నారు.భూములకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు ఎంతో అవసరమని తెలిసినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచకుండా చిన్న కమతాలను, వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్నాయని మండి పడ్డారు . ఎరువుల కోసం ఆన్‌లైన్ యాప్‌లో అప్లై చేసుకోవాలనే నిబంధన చదువురాని వారికి, నిరక్షరాస్యులకు, ముఖ్యంగా గిరిజన రైతులకు పెద్ద శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.



**పాస్ పుస్తకాలు లేని పోడు రైతులకు ఎరువులెలా?**

యాప్‌లో ఎరువులు బుక్ చేసుకోవడానికి పట్టాదార్ పాస్ పుస్తకం తప్పనిసరి చేశారని, కానీ ప్రభుత్వం ఇంకా పట్టాలు ఇవ్వని పోడు భూముల రైతులకు, పాస్ పుస్తకాలు లేని పేద రైతులకు ఎరువులు ఎలా లభిస్తాయని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వమే పాస్ పుస్తకాలు ఇవ్వనప్పుడు, రైతులు వాటిని కిరాణా షాపుల్లోనో, బుక్ స్టాళ్లలోనో కొనుక్కోవాలా అని నిలదీశారు. పాస్ పుస్తకాలు లేని రైతులు వ్యవసాయ అధికారుల దగ్గరకు వెళ్తే పాస్ పుస్తకం తేవాలంటున్నారని, తహసీల్దార్ దగ్గరకు వెళ్తే కలెక్టర్ నుంచి ఆదేశాలు రావాలని కాలయాపన చేస్తున్నారని అధికారుల మధ్య సమన్వయ లోపాన్ని ఎండగట్టారు. అధికారులకు కనీస ఇంగితజ్ఞానం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం కుర్చీల్లో కూర్చుని జీతాలు తీసుకోవడం కాదు, క్షేత్రస్థాయిలో రైతుల బాధలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి కఠిన ఆన్‌లైన్ విధానాల వల్ల రైతులు వ్యవసాయాన్ని వదులుకునే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కింది స్థాయి అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారి స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ఏ రైతు ఎంత భూమి సాగు చేస్తున్నాడో, అతనికి ఎంత ఎరువు అవసరమో రికమండ్ చేసి నేరుగా ఎరువులు అందించే సులువైన పద్ధతిని తీసుకురావాలన్నారు. ఈ ఆన్‌లైన్ నిబంధనలలో మార్పులు చేయకపోతే పినపాక మండలంలోని రైతులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మడివి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన రద్దును కూడా రాజకీయంగా చూడటం సరికాదు: పేరం వెంకటేశ్వర్లు

**పినపాక, జూలై 14 (ప్రజాజ్యోతి)** మంత్రుల పర్యటన రద్దు అయిన విషయాన్ని కూడా రాజకీయంగా చూడటం బీఆర్ఎస్ నాయకులకు తగదని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రద్దుకు అనేక కారణాలు ఉండవచ్చని, ప్రతి విషయాన్ని రాజకీయ కోణంలో చూడడం సరైంది కాదన్నారు. మీ పార్టీ నాయకుల పర్యటనలు ఎప్పుడూ రద్దు కాలేదా అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత ఏం చేయాలో అర్థం కాక పనికిమాలిన ఆరోపణలు చేస్తూ ప్రెస్ మీట్లు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా




అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని చెప్పారు. ఆ సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని, దానిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి, అనవసర విమర్శలు చేయకుండా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజల మధ్య ఉండి వారి నమ్మకాన్ని తిరిగి పొందేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు మానుకుని నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, దిశా కమిటీ అధ్యక్షులు మద్దెల సమ్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టిమల్ల ప్రసాదు,ఉప సర్పంచ్ ల సంఘం ప్రధాన కార్యదర్శి కోడం రాంమోహన్, గ్రామ పంచాయతీల సర్పంచులు ఈసంభవతి, స్వప్న, ఉమామహేశ్వరి, మట్ట బాబురావు, వాగబోయిన చంద్రరావు, నాగ కుమారి, సుమలత, ఉప సర్పంచ్ నిట్ట శిరీష, రావిళ్ళ నర్సమ్మ, మండల నాయకులు ఉడుముల లక్ష్మీ రెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,బందారు సాంబ, హేమంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కళ్యాణి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

- సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోటా రాంబాబు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** మధిర నియోజకవర్గంలోనీ మధిర మరియు ఎర్రుపాలెం మండలాల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి నేటి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు తెలిపారు. వివిధ గ్రామాల్లో సిసి రోడ్ల ప్రారంభోత్సవాలకు ఎంపీ వస్తున్నారు అని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలనిఆయన కోరారు.

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్

**పాల్వంచ, జూలై 14, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, గద్దల రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంలో పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడుతూ పరస్పరం ఆత్మీయంగా చర్చించారు. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగగా, జిల్లా ప్రజల అభ్యున్నతికి పోలీసు శాఖ చేపడుతున్న చర్యలు అభినందనీయమని గద్దల రమేష్ పేర్కొన్నారు.



## ఊరూరా బిఆర్ఎస్ కుట్రలపై ప్రచారం

**కెసిఆర్ హాయంలోనే కూలిన కాళేశ్వరం**
**కేంద్ర నిపుణలు సూచనల మేరకు నీటి విడుదల**
**మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్,జూలై14(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. కాళేశ్వరం కూలడానికి కారణం బీఆర్ఎస్ అని ఆరోపించారు. ఊరూరా తిరిగి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.
మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. ఎన్‌డీఎస్‌ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే.. వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజినీర్లు ఇచ్చిన సలహాలను పాటిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగంలోకి రావాలంటే ఏం చేయాలో నిపుణులు చెబితే వెంటనే అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ఎన్‌డీఎస్‌ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరఫున సూచనలు చేస్తున్నామని చెప్పారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్నామ్యాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గతంగా ఎన్ని సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని.. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు నాన్‌బెయిలబుల్ వారెంట్

శ్రీనగర్,జూలై14(ప్రజాజ్యోతి): జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడి కేసులో లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్‌పై స్పెషల్ ఎన్ఐఏ కోర్టు నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జులై 8వ తేదీన కోర్టు హాఫీజ్ సయీద్‌పై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా.. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పహల్గాం దాడిపై విచారణ జరుపుతున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) జులై 6వ తేదీన ఈ కేసుకు సంబంధించి స్పెషల్ ఎన్ఐఏ కోర్టులో అనుబంధ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ ఎల్ఈటీ అధినేత హాఫీజ్ సయీద్‌పై పలు అభియోగాలతో ఈ అనుబంధ చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. సయీద్‌పై ఉపా చట్టంతో పాటు భారతీయ న్యాయసంహితలోని పలు సెక్షన్ల కింద ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. జులై 8వ తేదీన ఎన్ఐఏ దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను కోర్టు పరిశీలించింది. ప్రాథమికంగా నిందితుడిపై మోపిన అభియోగాలకు తగిన ఆధారాలు ఉన్నాయని భావించి, కేసును విచారణకు స్వీకరించింది. నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. పాకిస్థాన్‌లో ఉన్న సయీద్ ఇండియాకు రాకపోయినప్పటికీ విచారణ కొనసాగనుంది. 2024లో అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టం 'భారతీయ నాగరిక్ సురక్ష సంహిత-2023'లోని సెక్షన్ 356 ప్రకారం.. నిందితుడు అందుబాటులో లేకపోయినా అతనిపై విచారణ జరిపి శిక్ష వేయవచ్చు.

## రాష్ట్రాభివృద్ధిలో ఎయిర్‌పోర్టులది
# కీలక పాత్ర

మొదటిపేజీ తరువాయి..

సుదీర్ఘంగా చర్చించారు. రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానమైఉండడంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ఇతరపరిశ్రమలతో వరంగల్‌కీలకనగరంగాఉందని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింతగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం తెలియజేశారు. ఉత్తరతెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండజిల్లాలకు కేంద్రంగా వరంగల్ ఉ ంటుందని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలోఎంఆర్‌వో (మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాలింగ్), ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే భూ సేకరణ పూర్తి చేసినందున టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కోరారు. 2028, జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్ పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగావరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలకు సంబంధించిన డిజైన్లపై కేంద్ర మంత్రి, సీఎం చర్చించారు. వరంగల్‌కు ఘనమైన చరిత్ర ఉ న్నందున, కాకతీయ చరిత్ర, సంస్కృతికి అద్దంపట్టేలా డిజైన్లు ఉండాలనిభావిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సుముఖత వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణశాఖ ఆధ్వర్యంలో ఎయిర్ పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయంనిర్మించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సీఎం విజ్ఞప్తి చేశారు. రెండు ఎయిర్‌పోర్ట్‌లకు అవసరమైన భూమిని సేకరించి అందజేస్తామని సీఎం తెలిపారు. వరంగల్ విమానాశ్రయంలో మాదిరే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ లోనూ ఎంఆర్‌వో, ఎయిర్‌కార్గో, హ్యాంగర్ వసతులు నెలకొల్పాలన్నారు. వరంగల్, ఆదిలాబాద్ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణసంస్థలు (ఈ ఃఒక్ష)నెలకొల్పాలని సీఎం విజ్ఞప్తి చేశారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు సూచించారు. అందుకు అవసరమైనప్రతిపాదనలు సమర్పించాలని కేంద్ర మంత్రి సీఎంకు సూచించారు. సమావేశంలోనల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వసలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీకె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీకోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్, పౌరవిమానయాన శాఖ సెక్రటరీ మురళీధర్మోహోల్, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ విపిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలుఎన్నికల సమయానికే పరిమితం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సమావేశం అనంతరం సీఎం విలేకరులతో మాట్లాడారు. దేశాల అభివృద్ధిలో విమానాశ్రయాలుకీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణలోనూ విమానాశ్రయాల అభివృద్ధి ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, అభివృద్ధికి తాము పాటుపడుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ అంశాల్లో తమకుసహకరిస్తుందని, ఎక్కడైనా సమస్యలుంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏవైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో కేంద్ర మంత్రులనుకలిసేందుకు ఢిల్లీకి వస్తున్నామని, దానిపైనా రాజకీయంగా విమర్శలు చేయడం తగదని సీఎం హితవుపలికారు. విమానాశ్రయాలతోనే అనేక దేశాలు అభివృద్ధి చెందాయని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రాష్ట్రాలు పోటీపడుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడాలేనంతత్వరగా తెలంగాణ ప్రభుత్వం విమానశ్రయానికి అవసరమైన భూ సేకరణ చేసి ఇచ్చి చరిత్రసృష్టించిందని ఆయన అభినందించారు. ఇంత త్వరగా స్పందించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. భూ సేకరణ, ఇతర అంశాల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ మాదిరేస్పందించాలని కేంద్రం మంత్రి సూచించారు. వరంగల్ సంస్కృతికి అద్దం పట్టేలావిమానాశ్రయ డిజైన్ ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఓ ప్రశ్నకుసమాధానమిచ్చారు.



## ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులు
# ప్రారంభించాలి..

మొదటిపేజీ తరువాయి..

తగ్గుతుందని సీఎం తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధానికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్నందున వెంటనే ఆ రహదారికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్ట్‌కు 12 వరుసల రహదారి మంజూరు చేస్తే హైదరాబాద్-విజయవాడల మధ్య 100 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను బందరు పోర్ట్‌కు సరకు రవాణా వేగవంతమవుతుందని సీఎం వివరించారు. మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్



కారిడార్‌కు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్ధరీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. నల్లమల అభయారణ్యం, శ్రీశైలం ఆలయం, శ్రీశైలం జలాశయాలు ఈ కారిడార్ పరిధిలో ఉంటాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా మంచిర్యాల నుంచి హైదరాబాద్‌కు ఆరు వరుసల ప్రత్యామ్నాయ రహదారికి అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రత్యామ్నాయ రహదారికి అవసరమైన భూ సేకరణ తాము చేపడతామని సీఎం తెలిపారు. ఈ ప్రత్యామ్నాయ రహదారి వ్యవసాయ, వ్యాపారపరంగా నూతన అవకాశాలను సృష్టిస్తుందని సీఎం తెలిపారు. సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆర్ అండ్ బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారు, ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ దితరులు పాల్గొన్నారు.

# నగరంలో మరోసారి ఏసీబీ సోదాల కలకలం

మొదటిపేజీ తరువాయి..

ఇప్పటికే రవీందర్ నివాసంలో పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆస్తుల పత్రాలతోపాటు, వివిధ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలను అధికారులు గుర్తించారు. రవీందర్ నివాసంలో బ్యాంకు లాకర్లను గుర్తించినట్లు సమాచారం. ఈరోజు సాయంత్రం వరకు సోదాలు కొనసాగాయని తెలుస్తోంది. హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బచ్చు రవీందర్ నివాసంలో సోదాలు ముగిశాయని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు. ఈ సోదాల్లో అతని వద్ద ఆదాయానికి మించిన అక్రమ ఆస్తులు భారీగా గుర్తించినట్లు తెలిపారు. సోదాల అనంతరం ఆయన మాట్లాడారు. సుమధుర అక్రోపోలిస్‌లో 3 ప్లాట్, శ్రీవారి మెడోస్‌లో మరో ప్లాట్ ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వాసవి అట్లాంటిస్‌లో ఏకంగా మూడు ప్లాట్లు కొనుగోలు చేసినట్లు కనుగొన్నామని చెప్పారు. మసీద్ బండలో నాలుగు అంతస్తుల భారీ భవనం, జడ్చర్లలో 7 ప్లాట్లు, కొండాపూర్‌లో రెండు ప్లాట్లు ఉన్నాయని వివరించారు. శంషాబాద్, షాబాద్ పరిధిలో 4 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు తమకు ఆధారాలు లభ్యమయ్యాయని పేర్కొన్నారు. సోదాల్లో అర కిలో బంగారం, వెండి వస్తువులతో పాటు రూ.10 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ సీజ్ చేశామని అన్నారు. అలాగే బచ్చు రవీందర్ పేరిట ఉన్న 4 బ్యాంక్ లాకర్లను గుర్తించి.. వాటిని ఫ్రీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. ఆస్తులతో పాటు ఇంట్లో నిబంధనలకు విరుద్ధంగా దాచి ఉంచిన 18 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీఖాన్ వెల్లడించారు.



## ఆస్పత్రుల్లో అభివృద్ధికి
# కొత్త పాలసీ

మొదటిపేజీ తరువాయి..

అప్‌గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు కొత్తగూడెం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సెక్రటేరియట్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనుకయ్య, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్ర కుమార్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవిందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. ఈ రెండున్నర సంవత్సరాల్లో జిల్లాలోని ప్రభుత్వ దవాఖాన్లలో వైద్య సేవలు గణనీయంగా మెరుగయ్యా యన్నారు. జిల్లాలో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నారని, హాస్పిటళ్లలో అన్నిరకాల మెడిసిన్స్ అందుబాటులో ఉ న్నాయని తెలిపారు. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్యశాఖ అవేర్‌నెస్ కార్యక్రమాలు కూడా చేపడుతోందన్నారు. కొత్తగూడెం మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మంత్రిని కోరారు. ఎంసీహెచ్, జీజీహెచ్ నడుమ డిస్టన్స్ ఎక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో ఎంసీహెచ్‌కు ప్రత్యేకంగా ఒక ఇంచార్జ్ సూపరింటెండెంట్‌ను నియమించాలన్నారు. కొంత మంది డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూనంనేని కోరారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్, కొత్తగా 4 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేసినందుకుగానూ ఎమ్మెల్యేలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటల్స్‌కు అనుబంధంగా అంబులెన్స్‌లను మంజూరు చేయాలని ఎమ్మెల్యేలు కోరారు. కొత్తగూడెం జిల్లాల్లోని ఏరియా హాస్పిటల్స్‌లో సీటీ స్కాన్ యంత్రాలను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని పీహెచ్‌సీలలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వాటిని అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. టీచింగ్ హాస్పిటల్, జిల్లా హాస్పిటల్, ఏరియా హాస్పిటళ్లు, సీహెచ్‌సీలలో జనరేటర్లు ఇటీవలే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తమది అటవీ ప్రాంతం అయినందున వర్షాల సమయంలో పవర్ కట్ సమస్య ఉ ంటుందని, ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని పీహెచ్‌సీలలోనూ జనరేటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి దామోదర మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అత్యంత మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవులు, కొండలు, దూర ప్రాంతాలు, రవాణా సమస్యలు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో అడ్డంకులు కాకూడదు అన్నారు. ఈ నేపథ్యంలోనే గత నెలలోనే ఐటీడీఏ పీవోలతో సమావేశం నిర్వహించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వర్షాకాలంలో గిరిజన ప్రాంతాల్లో మలేరియా, డెంగీ, వైరల్ జ్వరాలు, డయేరియా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. కొత్తగూడెం జిల్లాలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ మంజూరు చేశామన్నారు. సీహెచ్‌సీలు, ఏరియా హాస్పిటల్స్‌కు అనుబంధంగా అంబులెన్స్‌లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే 7 డయాలసిస్ సెంటర్లు ఉండగా, కొత్తగా మరో 4 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కేవలం 20 నిమిషాల ప్రయాణంతో పేషెంట్ డయాలసిస్ సెంటర్‌కు చేరుకునేలా డయాలసిస్ నెట్‌వర్క్‌ను విస్తరించామని తెలిపారు.

## నాణ్యమైన, నిరంతరాయ
# విద్యుత్ సరఫరా

మొదటిపేజీ తరువాయి..

అతిథులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967